




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 23 ఆగష్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 155 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే తప్పిదాలు జరిగాయి: నరేందర్‌రెడ్డి**





## 2లక్షల రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టం: కేటీఆర్



**చేవెళ్ల - (అక్షరంన్యూస్)**

ఎలాంటి కొర్రీలు, ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడారు."రూ. 2లక్షల వరకు రుణమాఫీకి రూ. 49వేల కోట్లు అవుతాయని సీఎంకు బ్యాంకర్లు చెప్పారు. మంత్రివర్గంలో దీనికి రూ. 31వేల కోట్లు అని పేర్కొంటూ తీర్మానం చేశారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు రుణమాఫీకి రూ. 26వేల కోట్లు కేటాయించారు. వందశాతం రైతుల రుణాలు మాఫీ చేసినట్లు సీఎం చెబుతున్నారు. ఆయన సొంతూరు కొండారెడ్డిపల్లెలో వందశాతం జరిగినట్లు నిరూపించాలని సవాల్ విసిరితే సమాధానం లేదు. ఆరు గ్యారంటీలు, ప్రజలకు ఇచ్చిన ఇతర వాగ్దానాల అమలుపై సమాధానం చెప్పే సత్తా లేదు. అసెంబ్లీలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నిస్తే ఆమెను అవమానించారు. భారాస హయాంలో లేని సాంకేతిక సమస్యలు ఇప్పుడెందుకు వస్తున్నాయి. రైతులు ఓట్లేసింది కాంగ్రెస్ నాయకులకు.. బ్యాంకు, వ్యవసాయాధికారులకు కాదు. రుణమాఫీ విషయంలో ఊరుకుంటే రైతుభరోసా అప్పుడు కూడా మోసం చేస్తారు. రైతులు కాంగ్రెస్ నేతల వెంటపడి నిలదీయాలి. ఇది తొలి అడుగు మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి షరతులు లేకుండా రూ. 2లక్షల రుణమాఫీ చేసేదాకా వదిలిపెట్టం" అని కేటీఆర్ అన్నారు.

# బీఆర్ఎస్ సన్నాసులను నమ్ముకొని రైతులు ఆగం కావద్దు




**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

రూ. 2 లక్షల రుణమాఫీకి(%ూశ్రీఅ ఔఱఅజవతీ%) కాంగ్రెస్ ప్రభుత్వం 100 శాతం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి( స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్ముకొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి 2లో

## గత ప్రధానుల కంటే మోదీ రెండింతలు ఎక్కువ అప్పు చేశారు



**హైదరాబాద్ - (అక్షరంన్యూస్)**

అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహిం చింది. ఇందులో భాగంగా హైదరా బాద్ లోని ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. "దేశానికి రూ. 183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండింతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవ డానికి ప్రయత్ని స్తున్నారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమా లపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టు లను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచారు. రాజీవ్‌గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైంది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# శాంతి స్థాపనకు భారత్ మద్దతు - పోలండ్‌లో ప్రధాని మోదీ

**వార్సా:** ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. "ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పోలండ్ పీఎంతో భేటీ.. రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2లో



## రైతు సమస్యల పరిష్కారానికి
# కమిటీ ఏర్పాటు




# సుప్రీంకోర్టు సూచన..
## సమ్మె విరమించిన ఎయిమ్స్ వైద్యులు




**న్యూఢిల్లీ (అక్షరంన్యూస్)**

కోల్‌కతా వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని కోరుతూ దిల్లీ ఎయిమ్స్, ఆర్‌ఎంఎల్‌తోపాటు ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. 11 రోజులుగా కొనసాగుతున్న ఈ ఆందోళనలు విరమిస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (%ఖీూ×వీూ%) ప్రకటించింది. సుప్రీం కోర్టు ఇచ్చిన హామీ, ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ ఘటనను నిరసిస్తూ గత కొన్ని రోజులుగా 2లో

## జనవరి నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు
# సన్న బియ్యం



**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులందరికీ వచ్చే ఏడాది జనవరి నుంచి సన్న రకం బియ్యం పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశానికి రెవెన్యూశాఖ 2లో

## దేశ సంపదను అదానీ
# దోచుకుంటున్నారు..



**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

దేశ సంపదను మోదీ అదానీకి కట్టబెడుతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సెబీ అక్రమాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు నిర్వహించిన ఆందోళనలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. దేశ సంపదను అదానీ దోచుకుంటున్నారని విమర్శించారు. అదానీ దోపిడిని రాహుల్ ప్రపంచానికి వివరించారని చెప్పారు. పేద ప్రజలకు కాంగ్రెస్ నిరంతరం అండగా ఉంటుందన్నారు భట్టి. దేశం కోసం రాహుల్ గాంధీ పోరాడుతున్నారని చెప్పారు. అదానీ అవినీతిని జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. దేశాన్ని, ప్రజల సంపదను కాంగ్రెస్ కాపాడుతుందన్నారు. ఏఐసీసీ పిలుపుతో ఈడీ ఆఫీసు ముందు నిరసన తెలుపుతున్నామని చెప్పారు భట్టి. అదానీ మెగా కుంభకోణంపై విచారణకు డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లోని ఈడీ ఆఫీస్ ముందు ఆందోళన చేశారు కాంగ్రెస్ నేతలు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల, పొన్నం, ఎంపీలు మల్లు రవి, పెద్దపల్లి ఎంపీ గడ్డంవంశీకృష్ణ, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, దానం, జయవీర్ రెడ్డి, ఆందోళనల్లో పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే తప్పిదాలు జరిగాయి: నరేందర్‌రెడ్డి

హైదరాబాద్: (అక్షరంన్యూస్)

మాజీ ఈఎన్సీ మురళీధర్, సీడీవో మాజీ ఈఎన్సీ నరేందర్ రెడ్డి కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. వారిని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి కమిషన్ ముందు కీలక అంశాలను ప్రస్తావించారు. డిజైన్లు, డ్రాయింగ్‌లకు ఫైనల్ అప్రూవల్‌కు తాను మొదట సంతకం చేయలేదని తెలిపారు. కేసీఆర్, హరీశ్‌రావు, ఉన్నతాధికారుల ఒత్తిడి వల్ల సంతకాలు చేసినట్లు పేర్కొన్నారు. త్వరగా చేయాలన్న ఒత్తిడి వల్ల హడావుడిగా అన్నీ అప్రూవల్ చేశామన్నారు. మేడిగడ్డ ప్రతి డిజైన్‌లో సీడీవోతో పాటు ఎల్‌అండ్‌టీ సంస్థ పాల్గొందని తెలిపారు. "ప్రాజెక్టు నిర్మాణ సంబంధ చర్చల్లో నేను పాల్గొనలేదు. ప్రాజెక్టు నిర్మాణం జరిగేటప్పుడే తప్పిదాలు జరిగాయి. ప్రభుత్వం ఒత్తిడి, అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణం. పైనుంచి ఒత్తిడి వల్ల క్వాలిటీ కంట్రోల్ చెక్ సరిగా చేయలేదు. బ్యారేజీ నిర్వహణ, గేట్ల ఆపరేషన్ సరిగా చేయలేదు" అని నరేందర్‌రెడ్డి తెలిపారు.

## శాంతి స్థాపనకు భారత్ మద్దతు - పోలండ్‌లో ప్రధాని మోదీ

మొదటిపేజి తరువాయి

ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. "భారత్–పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. " చివరకు, 45ఏళ్ల అనంతరం.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. పోలండ్ విదేశాంగ మంత్రితో..ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో–పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.?

## జనవరి నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం: మంత్రి ఉత్తమ్

మొదటిపేజి తరువాయి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. పౌరసరఫరాలశాఖకు సంబంధించిన కార్యకలాపాలపై ఉన్నత స్థాయి సమీక్ష చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల వాగ్దానంలో ఈ పథకం అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. నాణ్యమైన బియ్యం వినియోగదారులకు అందించడం ప్రాధాన్యత అని వివరించారు. అవసరమైన చోట రాయితీ ధరలకు గోధుమలు కూడా సరఫరా చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. పీడీఎస్ బియ్యం దారి మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ డీలర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. చౌక ధరల దుకాణాల్లో 1,629 ఖాళీలు ఉన్నాయని ఆరా తీసిన ఉత్తమ్..వెంటనే భర్తీ చేయాలని అధికారులను కోరారు. వివిధ సమస్యలపై 10 రోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మంత్రికి హామీ ఇచ్చారు.

## సుప్రీంకోర్టు సూచన.. సమ్మె విరమించిన ఎయిమ్స్ వైద్యులు

మొదటిపేజి తరువాయి

ఆందోళన చేస్తున్న వైద్యులు తక్షణమే విధుల్లో చేరాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. వైద్యులు పనిచేయకపోతే ప్రజారోగ్య వ్యవస్థ ఎలా నడుస్తుందని ప్రశ్నించిన ధర్మాసనం.. ఆందోళనల కారణంగా పేదలు నష్టపోకూడదని వ్యాఖ్యానించింది. వెంటనే విధుల్లో చేరాలని.. ఆందోళనలు చేపట్టిన వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలోనే దిల్లీ ఎయిమ్స్ వైద్యులు ఆందోళనలు విరమించారు.

## బీఆర్ఎస్ సన్నాసులను నమ్ముకొని రైతులు ఆగం కావద్దు: సీఎం

మొదటిపేజి తరువాయి

రుణం మాఫీ కాకపోయినా.. ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు. కలెక్టర్ ఆఫీసుల్లో అధికారులు..."ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది? సన్నాసులను నమ్ముకొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందరపడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్లు దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు. రుణమాఫీ హామీ అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్ధాలకు తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికే ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## రైతు సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు: సుప్రీం

న్యూఢిల్లీ (అక్షరంన్యూస్)

హరియాణాలోని అంబాలా సమీపంలోని శంభూ సరిహద్దు వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను వారం రోజుల్లోగా తొలగించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలుచేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం రైతుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు బహుళ కమిటీని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపింది. రైతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలను కోరింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈమేరకు తెలిపింది. ఆగస్టు 12న అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు నిరసన తెలుపుతున్న రైతులతో తాము సమావేశం నిర్వహించామని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకు తెలియజేసింది. అంతేకాక, జాతీయరహదారిపై ఏర్పాటుచేసిన బారికేడ్లను పాక్షికంగా తొలగించేందుకు అంగీకరించినట్లు వివరించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతు ఉద్యమం సందర్భంగా 'చలో దిల్లీ'ని అడ్డుకునేందుకు రాష్ట్రప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. అయితే వాటిని వారంలోగా తొలగించాలని పంజాబ్–హరియాణా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది.

# రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట

### రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలసి ఆందోళనలు గ్రామాల్లోకి రండి..రుణమాఫీ జరిగిందో లేదో తెలుస్తుంది

### చేవెళ్లలో ధర్నాలో పాల్గొన్న కెటిఆర్ సవాల్

హైదరాబాద్: (అక్షరంన్యూస్)




రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్ని చోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ.. నిరసన కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. చేవెళ్లలో సబితతో కలసి కెటిఆర్ ధర్నాకు దిగారు. జిల్లాల్లో నేతలు ధర్నాల్లో పాల్గొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో.. లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టింది. చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్మోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల మీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. 'దేవెళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బడ్జెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క పాపం ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి.. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నాయి అని అసెంబ్లీలో సబితక్క మాట్లాడింది. అక్కలను నమ్ముకుంటే నీ బ్రతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను టా÷–గ్గ÷ట్ చేశారు రేవంత్. నిండు శాసనసభలో సబితక్కను అవమానించారు.' అని సీఎం రేవంత్ రెడ్డి తీరును తూర్పారబట్టారు. రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే.. తన సవాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వీకరించలేదు ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫి జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బ్యాంకర్లతో అంటున్నారని.. ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫి చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిగా చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రైతుబంధు కోత పెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు.

## జిల్లా వ్యాప్తంగా రైతులతో నిరసనలు

### 2లక్షల మాఫీ అందరికీ వర్తించాలని డిమాండ్

నిజామాబాద్ (అక్షరంన్యూస్)

రుణమాఫీ పేరిట రైతులను అరిగోస పెడుతున్న రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ పార్టీ సమరభేరి మోగించింది. అన్నదాతలకు అండగా, ఆంక్షలు లేని రుణమాఫీ అమలు కోసం నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమైంది. గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టారు. బాల్కొండ నియోజకవర్గంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నేతృత్వంలో ధర్నాలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా ఆధ్వర్యంలో, కామారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో ధర్నా చేసారు. బాన్సువాడలో మాజీ ఎమ్మె ల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నేతృత్వంలో, ఎల్లారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, జుక్కల్‌లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. కార్యక్రమాలకు పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు అయ్యారు. ఇదిలా ఉండగా రైతులకు మద్దతుగా చేపడుతున్న ధర్నాను అడ్డుకునేందుకు సర్కారు యత్నిస్తున్నదని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి ఆరోపించారు. ధర్నాలో పాల్గొనవద్దని మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులకు పోలీసులు నోటీసులు జారీచేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కోసం తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలకు అన్నదాతలతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో కాంగ్రెస్ బండారం బయటపడిందన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి రైతులందరికీ రూ.2లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మోసం చేయడం సరికాదన్నారు.

## బేషరతుగా రైతు రుణమాఫీ జరగాలి

### రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ మాటలు

### చేర్యాలలో ధర్నాకు దిగిన ఎమ్మెల్యే పల్లా

జనగాం,: రైతుల రుణమాఫీ విషయమై బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోంది. రైతులకు షరతులు లేకుండా పంట రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేర్యాల, మద్దూర్, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ దొంగ మాటలను గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులే నమ్మని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల ముందు 2లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీతో పలు సభల్లో హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేసీఆర్ 1లక్ష రూపాయలే రుణమాఫీ చేస్తే.. 18వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యాయని... కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తే 18వేల కోట్లు ఖర్చు కూడా కాలేదని పల్లా రాజేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు కొండంత అని.. అమలు చేస్తున్నవి రవ్వంత అని ఎద్దేవా చేశారు.. పూటకో మాట చెబుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని విమర్శించారు. నేటికీ హరీష్ రాజీనామాపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని... దేవుళ్ళ సాక్షిగా ప్రమాణాలు చేసి దేవుళ్లను సైతం మోసం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. మొదట రుణమాఫీకి 48వేల కోట్లు ఖర్చు అవుతాయని చెప్పి.. మరోసారి 31వేల కోట్లు చేస్తున్నాం అని చెప్పి.. 17వేల కోట్ల రుణమాఫీ చేసినం అని గొప్పలు చెప్పుకుంటున్నారని పల్లా రాజేశ్వర రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు పక్కనబెట్టి తిట్ల పురాణం అందుకున్నారని విమర్శించారు. భట్టి విక్రమార్క బ్యాంకర్లతో జరిపిన మీటింగులో 17వేల కోట్లు బ్యాంకులకు పంపిస్తే కేవలం 7500 కోట్లు రుణమాఫీ చేసినం అని చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు రుణమాఫీ చేసేందుకు అడ్డురాని ఆంక్షలు సన్నకారు రైతులకు రుణమాఫీ చేసేందుకు అడ్డ వస్తున్నాయా? అని నిలదీశారు. ఊాష్ట్ర వ్యాప్తంగా ఏ గ్రామంలోనూ 30శాతంకి పైగా రుణమాఫీ కాలేదన్నారు. ఏ గ్రామంలోనైన కనీసం 60శాతం పైన రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే ఏ సవాల్ కైనా సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, అధికారులకు ఏం రోగం వచ్చిందని జనగామ నియోజకవర్గంలోని ఏ ఒక్క చెరువును నింపడం లేదని పల్లా రాజేశ్వరరెడ్డి ప్రశ్నించారు. చెరువుల్లో నీరు లేక నార్లు ఎండిపోయి రైతన్నలు అరగోసలు పడుతున్నా ప్రభుత్వానికి సిగ్గు అనిపిస్తలేదన్నారు. అధికారులకు రెండు రోజుల టైం ఇస్తున్నామని.. రెండు రోజుల్లో చెరువులు నింపకపోతే రైతులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడించి చెరువులను నింపుకుంటామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఒకటే పంట సాగు చేసే పోడు రైతులకు సైతం రెండు పంటలకు రైతు బంధు ఇచ్చామని పేర్కొన్నారు. ట్యాక్స్ పేయర్ల పేరుతో రైతు బంధు వేయకుండా రైతులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులను రాజులుగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను బిచ్చగాళ్లను చేస్తోందని పల్లా రాజేశ్వరరెడ్డి విమర్శించారు.

## దేశవ్యాప్తంగా భారీగా నకిలీ యూనివర్సిటీలు

### మొత్తం 21 నకిలీ వర్సిటీలు ఉన్నట్లు గుర్తింపు

### ఏపీలో రెండు నకిలీ యూనివర్సిటీలు గుర్తించిన యూజీసీ

న్యూఢిల్లీ (అక్షరంన్యూస్)

దేశవ్యాప్తంగా భారీగా నకిలీ యూనివర్సిటీలు ఉన్నట్లు యూజీసీ గుర్తించింది. మొత్తం 21 నకిలీ వర్సిటీలు ఉన్నట్లు యూజీసీ తన ప్రకటనలో వెల్లడించింది. వాటిలో ఏపీకి సంబంధించి రెండు యూనివర్సిటీలు ఉన్నట్లు గుర్తించింది. గుంటూరులోని కాకుమానివారితోటలోని క్రైస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖపట్నంలోని బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా.. ఈ రెండు యూనివర్సిటీలను నకిలీవిగా యూజీసీ ప్రకటించింది. ఇలాంటి నకిలీ వర్సిటీలకు డిగ్రీలు ప్రదానం చేసే అధికారం లేదని, ఈ విద్యా సంస్థలు ఇచ్చిన ధ్రువపత్రాలు చెల్లుబాటు కావని యూజీసీ పేర్కొంది. మరోవైపు యేటా యూజీసీ నకిలీ యూనివర్సిటీలను ప్రకటిస్తున్నా, ఉన్నత విద్యాశాఖ ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు. కనీసం వాటి యజమానులను పిలిచి మాట్లాడిన దాఖలాలు కూడా లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం నగరాల్లో తమిళనాడు, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కొన్ని యూవర్సిటీల పేర్లతో యధేచ్ఛగా కోర్సులు నిర్వహిస్తున్నారు. వన్ సిట్టింగ్‌లోనే డిగ్రీ సర్టిఫికెట్లు ఇస్తామంటూ అమాయక ప్రజాలను బురిడీ కొట్టిస్తున్నారు. అయితే అవి నకిలీ యూనివర్సిటీలని తెలియని చాలామంది విద్యార్థులు వాటిల్లో ప్రవేశాలు పొందుతున్నారు. తీరా డబ్బు, సమయం వెచ్చించి చదివిన తర్వాత ఆ ధ్రువపత్రాలు చెల్లవని చెబుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత విద్యా శాఖ, ఉన్నత విద్యా మండలి నకిలీ విశ్వవిద్యాలయాలపై దృష్టి పెట్టాలని, వాటిని ప్రక్షాలన చేయాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

## హసీనాను మాకు అప్పగించండి.. భారత్‌ను కోరిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ

న్యూఢిల్లీ (అక్షరంన్యూస్)

షేక్ హసీనా ప్రస్తుతం భారత దేశంలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్‌ను కోరింది. హసీనాపై బంగ్లాలో హత్యా అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయని తెలిపింది. ఈ క్రమంలోనే ఆమెను తమ దేశానికి అప్పగించాలని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత్ ను డిమాండ్ చేసింది. షేక్ హసీనాకు పొరుగు దేశం ఆశ్రయం కల్పించడం విచారకరం. ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను న్యాయబద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించండి. పలు కేసుల్లో ఆమెను విచారించేందుకు మా దేశ ప్రజలు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి అని బీఎన్‌పీ పార్టీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లాం పేర్కొన్నారు. విద్యార్థులు చేపట్టిన రిజర్వేషన్ల ఆందోళనలో బంగ్లాదేశ్ అట్టుడికిపోయింది. ఈ అల్లర్లలో వందల మంది ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలోనే మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించారు. వారి కుటుంబ సభ్యుల మరణాలకు హసీనా కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెపై, ఆమె అనుచరులపై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. హసీనాపై ఇప్పటి వరకు 31 కేసు నమోదయ్యాయి. ఇందులో 26 హత్య అభియోగాలు కూడా ఉన్నాయి. మారణహోమానికి కారకులయ్యారనే ఆరోపణలపై నాలుగు కేసులు నమోదయ్యాయి. కిడ్నాప్‌కు సంబంధించిన మరో కేసు కూడా ఆమెకు నమోదైంది. బంగ్లాదేశ్ అల్లర్ల కారణంగా ప్రధాని పదవి నుంచి దిగిపోయిన హసీనా కుటుంబ సభ్యులు, ఆమె కుమారుడు సాజీత్ వాజెద్, కుమార్తె సైమా వాజెద్ సోదరి షేక్ రెహానాను హత్య కేసుల్లో నిందితులుగా చేర్చారు. హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ నేపథ్యంలోనే ఆ దేశ నేషనలిస్ట్ పార్టీ భారత్ ను హసీనాను తమ దేవానికి అప్పగించాలని డిమాండ్ చేసింది.

## ఏపీ గ్రూప్ - 1 మెయిన్స్ రాత పరీక్షలు వాయిదా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. గత కొంత కాలంగా అభ్యర్థులు మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో గ్రూప్ 1 పరీక్షలు వాయిదా పడినట్లు తెలుస్తుంది. దీంతో నోటిఫికేషన్ నంబరు:12/2023లు వాయిదా వేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 2 నుంచి 9 వరకు పరీక్షలు జరగాల్సి ఉంది. పరీక్ష సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులు ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఏపీపీఎస్సీ గ్రూప్ 2, గ్రూప్ 1 పరీక్షలకు మధ్య మూడు వారాలే వ్యత్యాసం ఉండటం మరో కారణం. ఈ క్రమంలో అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు వాయిదా వేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

# వికలాంగురాలికి విజ్జన్న యువసేన చేయూత

## .... విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి ఉదారత



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 22 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని 8వ వార్డు కు చెందిన వికలాంగురాలు సల్మా సుల్తానా అనే యువతీ కి విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి చేయూతనిచ్చారు ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లోని నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే విజ్జన్నపై అభిమానంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా గురువారం వికలాంగురాలికి 50 కిలోల బియ్యం పంపిణి చేసారు ఈ కార్యక్రమం లో ఎండి మేరాజ్ బాబా ఖాన్ అహ్మద్ షఫీ పాల్గొన్నారు

# మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 22 అక్షరం న్యూస్**

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మకు గుర్తుగా చెట్టు కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దపల్లి పట్టణంలోని ప్రగతినగర్ బిసి బాలికల హాస్టల్ లో మొక్కలు నాటారు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మకు గుర్తుగా చెట్టు కార్యక్రమంలో విద్యార్థుల చేత మొక్కలు నాటడం చాల సంతోషంగా ఉందని అలాగే ప్రస్తుతం వాతావరణంలో మార్పుల కారణంగా వస్తున్న జ్వరాల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే మన చుట్టుపక్కల ఇండ్లలో పాత టైర్లు వాడి పడేసిన కొబ్బరి బోండాలలో నీరు ఉన్నట్లయితే వాటిపై లార్వ ఏర్పడి దోమలు వృద్ధి చెందుతాయని అందువల్ల ఎక్కడ నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జ్వరాల పట్ల మున్సిపల్ కౌన్సిల్ మరియు కమిషనర్ అప్రమత్తంగా ఉన్నారు అని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వార్డు కౌన్సిలర్ రెవెల్లి స్వామి మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్ అనిల్ కుమార్ లక్ష్మీ నర్సయ్య నర్సరీ ఇంచార్జ్ సదానందం వార్డు ఇంచార్జ్ రాజు మెప్మా ఆర్పీ మల్లేశ్వరి వార్డెన్ లావణ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జానపద దినోత్సవ వేడుకలు

## కళాకారులకు జానపద పురస్కార్‌ల ప్రధానోత్సవం.




**జ్యోతి నగర్ ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో. గురువారం స్థానిక సింగరేణి ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్లో జానపద దినోత్సవ వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ యొక్క కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతంలోనే కాకుండా జిల్లా రాష్ట్ర స్థాయిలలో ఎన్నో ప్రదర్శన లిస్తు కళాసేవ చేస్తున్నటువంటి బెజ్జాల రమేష్ డప్పు కళాబృందం కళాకారులు బెజ్జాల రమేష్ మడికొండ సంపత్ బొడ్డు స్వామి జిల్లా పెల్లి రమేష్ మంతిని శంకర్ లను ఈ కార్యక్రమంలో జానపద పురస్కార్ 2024 తో ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు కనకం రమణయ్య మాట్లాడుతూజనం నుండి వచ్చిందే జానపదం పల్లె నుండి వచ్చిందే పల్లె పదం జన పదమే జానపదమని, అంతరించిపోతున్న ప్రాచీన జానపద కళారూపాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కళాకారుల పైన ప్రభుత్వాలపైన ఉందని, ప్రతి ఏటా ప్రభుత్వాలు జానపద ఉత్సవాలను నిర్వహించి ఈ యొక్క కళారూపాలను బ్రతికించాలని రమణయ్య అభిప్రాయపడినారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్ అభినయ కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రేణిగుంట్ల రాజమౌళి సీనియర్ జానపద హాస్యనటులు అప్పలపోషం బాలాజీ కళా సంస్థ పౌరాణిక నటులు ఎల్ వెంకటేశ్వరరావు శ్రీ సంతోషి ఫై నాట్స్ జానపద కళాకారుడు వడ్డేపల్లి సందీప్ ఆఫీస్ బాయ్ సలిగంటి సంపత్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆగస్టు 27 లోపు ఆడిట్ నిర్వహణకు దరఖాస్తులు సమర్పించాలి

## ... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -22 అక్షరం న్యూస్**

జిల్లాలోని మున్సిపల్ రికార్డుల ఆడిట్ నిర్వహణకు ఆసక్తి గల ఆడిటర్లు ఆగస్టు 27 లోపు దరఖాస్తులు సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న రామగుండం నగరపాలక సంస్థతో పాటు పెద్దపల్లి సుల్తానాబాద్ మంథని మున్సిపాలిటీలలోని ఏరియా లెవెల్ ఫెడరేషన్, టౌన్ లెవెల్ ఫెడరేషన్కు సంబంధించిన రికార్డులను ఆడిట్ చేయడానికి ఆసక్తి అర్హత అనుభవం కలిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆడిటర్లు పూర్తి వివరాలతో పాటు తగిన ధ్రువీకరణ పత్రాలను జతచేస్తూ దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆడిట్ నిర్వహణకు ఆసక్తి అర్హత కలిగిన ఆడిటర్లు తమ దరఖాస్తులను పథక సంచాలకులు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ వారి కార్యాలయంలో ఆగస్టు 27 లోపు సమర్పించాలని, ఇతర వివరాలకు చరవాణి నెంబర్ 9703598383 నందు సంప్రదించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కష్ట జీవుల బతుకులను ఆగం చేస్తున్న బుల్డోజర్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...

## మంది ఫ్లెక్సీ కార్మికులకు ఉపాధి కరువు... గోలివాడ ప్రసన్న కుమార్ ..ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు.




**జ్యోతి నగర్ ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

" రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారని, రామగుండం కార్పోరేషన్ పరిధిలో సుమారు 250 పైచీలుకు ఫ్లెక్సీ బోర్డులను అకారణంగా తీసివేసి సుమారు 200 మంది ఉపాధికి తీవ్ర నష్టం కలిగించడం జరిగిందని ఎన్సిపి పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్నకుమార్ విమర్శించారు.,గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఈ సమావేశంలో గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ రామగుండం కార్పోరేషన్ లో సుమారు10 ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు ఉండగా, వాటి యజమానులు అప్పులు చేసి, బ్యాంకులలో లోన్లు తీసుకొని అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నారని, కానీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అనాలోచిత చర్యల వలన వారి వద్ద పనిచేసే వారికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది, కనీసం షాపులకు కిరాయిలు కట్టలేక పోతున్నారు. బ్యాంకు ఈఎంఐ లు, అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హైవేలపైన ఫ్లెక్సీ బోర్డులను తొలగించినప్పుడు, హైవేలకు వంద మీటర్ల దూరంలో వైన్స్ షాపులు, బార్ షాపులు ఉండాలనే ఆదేశాలను కూడా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాటించాలని, హైవేలపైన ట్రాఫిక్ సిగ్నల్స్ కూడా ఉండకూడదు, కానీ రామగుండం కార్పోరేషన్ ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ వలన ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి, వైన్స్, బార్ల వలన నిత్యం ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. వాటిని వదిలివేసి ఫ్లెక్సీ బోర్డులను తొలగించి కష్ట జీవుల బతుకులపైన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బుల్డోజర్ తోలుతున్నాడని, రామగుండం కార్పోరేషన్ కు ప్రతి సంవత్సరం సుమారు నలభై లక్షల రూపాయలు ఆదాయం వచ్చే ఫ్లెక్సీ బోర్డులను తొలగించి కార్పోరేషన్ ఆదాయానికి గండి పడుతుందని, ఫ్లెక్సీ షాపు యజమానులు భయభ్రాంతులను గురవుతున్నారని, వారు అప్పులపాలై ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే, దానికి భాధ్యత ఎమ్మెల్యే వహిస్తాడా? వారి కుటుంబం రోడ్డున పడితే ఆ భాధ్యత ఎమ్మెల్యే తీసుకుంటాడా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మొదటగా హైవేలపైన ఉన్న వైన్స్, బార్లను తొలగించాలని, వంద మీటర్ల దూరంలో ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, తీసివేసిన ఫ్లెక్సీ బోర్డులను వెంటనే ఏర్పాటు చేపించాలని, ఎన్సీపీ పార్టీ ఫ్లెక్సీ షాపు యజమానులకు అండగా ఉంటుందని " ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, గుల్లపల్లి రాజ్ కుమార్, కోట శ్రీనివాస్, మహిళా నాయకురాల్లు మామిడిపల్లి రాజేశ్వరి, నూనె కనకలక్ష్మీ, అర్కుటి పద్మ, దేశబత్తుల రజిత, గుంటి విజయలక్ష్మీ, బద్రి లక్ష్మీ, మడిపెల్లి దేవమ్మ, ఇరుకుల్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై సలహాలను అందజేయాలి

## . జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష నిపుణులు అందించిన ప్రతి సలహాను సిసిఎల్ఏ కు నివేదిస్తాం

## నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -22 అక్షరం న్యూస్**




భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, డిసిపి ఎం.చేతనతో కలిసి రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు, విద్యావేత్తలు, న్యాయవాదులు నిపుణులతో నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. నూతన ఆర్వోఆర్ చట్టం 2024 ముసాయిదా బిల్లు లో పేర్కొన్న అంశాలు, ఈ బిల్లు తీసుకురావడంలో గల ఉద్దేశం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి భూ సమస్యల పరిష్కారం కోసం నూతన ఆర్వోఆర్ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన ఆర్వోఆర్ 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో విస్తృతంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లు పై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ( రిటైర్డ్%డ% సర్వీస్) తమ సూచనలను అందజేయాలని కలెక్టర్ కోరారు. నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా 2,3 రోజులలో కలెక్టరేట్ కార్యాలయానికి అందిస్తే, వాటిని ఒక నివేదిక రూపంలో సిద్ధం చేసి తుది చట్ట రూపకల్పన కోసం సీసీఎల్ఏ కు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. చర్చ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులు సుదర్శన్, శంకరయ్య, న్యాయవాదులు శశి భూషణ్ సాయిల్ రెడ్డి , టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ తమ సూచనలు సలహాలు తెలిపారు. గ్రామంలోని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాధా బైనమా భూముల రిజిస్ట్రేషన్ రుసుం వసూలు చేయాలని, పోజిషన్ కాలం ఉండాలని, అప్పిలేట్ అథారిటీ ఆర్డీఓ స్థాయిలో ఉండాలని అన్నారు. చర్చ కార్యక్రమంలో పాల్గొన్న లిపెద్దపల్లి తహసిల్దార్ రాజ్ కుమార్‌లి నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై పలు సూచనలు చేశారు. 1971 సంవత్సరంలో ఆర్వోఆర్ చట్టం తెస్తే 1989 లో రూల్స్ అందించారని, 2020 ఆర్వోఆర్ చట్టానికి ఇప్పటివరకు రూల్స్ తయారు చేయలేదని, నూతన ఆర్వోఆర్ చట్టం 2024 అమలు చేసిన నెలరోజుల లోపల రూల్స్ రూపొందించాలని తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ చర్చ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, తహసిల్దార్ లు, నిపుణులు, న్యాయవాదులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రులు లేని అనాథ అమ్మాయి పెళ్లికి పుస్తె,మట్టెలు అందజేత...!

## -మన చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో దాతల సహకారంతో...

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 22 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ 16 వార్డ్ పోచమ్మ వీధి కి చెందిన వెంగళ అంజలి తండ్రీ పేరు వెంకటేశం తల్లి తండ్రి లేని అనాథ అమ్మాయి కి గురువారంరోజు వివాహం సందర్భంగా వారి కి అండగా వేములవాడ పట్టణానికి చెందిన మంచాల కైలాసం కుటుంబం వారు మంచి మనుసుతో పుస్తె మట్టెలు, వారితోపాటు మోటూరి మధు కుటుంబ సభ్యులు పట్టుచీర బట్టలు ఓడి బియ్యం అందజేసి మంచి మనసుతో మేము ఉన్నాం అని ముందుకు వచ్చి వారికి గురువారం రోజున ఇవ్వడం తో (పెళ్లికూతురు అంజలి) అమ్మాయి మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ చాలా సంతోషం తెలియజేసింది. ఈ కార్యక్రమం లో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# షరతులు లేకుండా రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం షరతులు లేకుండా పూర్తిస్థాయిలో చేయాలి - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 22అక్షరం న్యూస్**

రైతులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రాజీవ్ రహదారి పై ధర్నా చేపట్టారు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర రైతాంగానికి ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజీవ్ రహదారి పై బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన వాగ్దానలను మరిచిపోయి నేడు అరకొర కొద్ది మంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూన్నామని అన్నారు రైతులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీకి దాదాపు 31 వేయి కోట్ల చేయాల్సి ఉండగా కేవలం 17 వేల కోట్ల రుణమాఫీ చేసారని ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల వివక్ష చూపడాన్ని ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే అన్నారు డిసెంబర్ నెలలోనే అందరి రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి నేటి వరకు కూడా రైతులందరికి 2 లక్షల రుణమాఫీ చేయకుండా రైతుల జీవితాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చెలగాటం అడుతుందని వెంటనే ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన అందరికి రుణమాఫీ చేసేవరకు పోరాడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఎంపీపీ లు జడ్పిటిసిలు ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 22 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని జిఎం కార్యాలయంలో గురువారం బదిలీ అయిన అధికారిని ఘనంగా సన్మానించారు. ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ కాంట్రాక్ట్ మేనేజ్మెంట్ సెల్ జనరల్ మేనేజర్ గుండా మోహన్ రెడ్డి ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు, ఆర్.జి-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణతో పాటు ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండా మోహన్ రెడ్డి సింగరేణి సంస్థలో సుమారు 41 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, వివిధ గనులు, విభాగాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఎస్వోటుజీఎం లు జి.రఘుపతి, బి.సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ అధికారులు సి.హెచ్.వెంకట రమణ, ఎన్.రమేష్ అధికారులు కాశీ విశ్వేశ్వర రావు, జనార్దన రెడ్డి, పి.డి.సుధాకర్, బి.సుదర్శనం, కె.ఐలయ్య, బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర ప్రసాద్, కోల శ్రీనివాస్, రాజేశ్వరితో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాణ్యతతో కూడిన విద్యా బోధన అందించాలి ....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## పాఠశాల విద్య పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-22 అక్షరం న్యూస్**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థికి నాణ్యతతో కూడిన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెద్దపల్లి మండల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రధానోపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. పాఠశాల సముదాయంలో ఉన్న పాఠశాలలను రెగ్యులర్ గా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ తనిఖీ చేసి , అక్కడ ఉపాధ్యాయులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని , బోధనలోనే వినూత్న పద్ధతులు, టీఎల్ఎం ల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాలలో ఉపాధ్యాయులకు విద్య బోధన పై ప్రత్యేక శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు.పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# అపోహాలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండి.. నేత్రదాతకు ఘనంగా నివాళులు

## సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందన పత్రం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 22 అక్షరం న్యూస్:**
అపోహాలు వీడి మరణానంతరం నేత్ర, అవయవ, దేహాదానం చేయడానికి ముందుకు రావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గురువారం రాజాపూర్ గ్రామంలో నివసించే నేత్రదాత ఉగ్గే కొమురక్క సంస్మరణ సభ వారి స్వగృహం వద్ద సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదాత సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.లింగమూర్తి, లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకట రమణారెడ్డి మాట్లాడారు. దుఃఖంలో కూడా నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కొడుకు నవీన్ కూతుర్లు సువర్ణ సుజాత కుమారస్వామి లకు అభినందనలు తెలిపారు అనంతరం నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికునికి సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 22 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు కట్కూరి శంకరయ్యను బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. గత రెండు రోజుల క్రితం ఈయనకు పన్నూరు క్రాస్ రోడ్ లో రూ 80 వేల విలువచేసే ఒక బంగారు ఆభరణం దొరికింది. ఈ ఆభరణం పోగొట్టుకున్న ఎన్.సి క్వార్టర్ కు చెందిన అడ్రియాల ఇంజనీర్ సత్యనారాయణ తమ వస్తువు శంకరయ్య వద్ద ఉందని తెలుసుకొని వెళ్ళాడు. వెంటనే శంకరయ్య ఈ బంగారు వస్తువు వారికి ఇచ్చేసాడు. దీనికి కృతజ్ఞతగా నిజాయితీతో ఉన్న శంకరయ్యను ఇంజనీర్ సత్యనారాయణ సన్మానించి, రూ.5వేల నగదు,పండ్లు అందించాడు. ఇంత నిజాయితీగా ఉన్న శంకరయ్య ను పలువురు అభినందించారు.

# పార్థీనియం అవగాహన వయ్యారి భామ నిర్మూలన వారోత్సవాలు

## వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్ సూచనలు





**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 22 అక్షరం న్యూస్:**
పంట పొలాలు, పశువులకు నష్టం కలిగించే వయ్యారిభామ మొక్కలను రైతుల నిర్మించాల్సినఅవసరం ఉందని కృషి విజ్ఞాన కేంద్రము, రామగిరిఖిల్లా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ టి వినోద్ కుమార్ రైతులకు సూచించారు. ప్రతి సంవత్సరము భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆగస్టు 16 నుంచి 22 వరకు వయ్యారిభామ కలుపు మొక్కపై ప్రత్యేకంగా రైతులకు అవగాహన మరియు నిర్మూలన కార్యక్రమములు నిర్వహిస్తుంది. ఈ పార్టీనియం 1950లో అమెరికా నుండి గోధుమలను దిగుమతి చేసుకున్నప్పుడు భారతదేశం రావడం జరిగింది. ఒక పార్టీనియం మొక్క పదివేల నుంచి 15 వేల వరకు విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది ఈ విత్తనాలు గాలిద్వారా వ్యాప్తిచెందుతాయి. తిరిగి మొలకెత్తుతాయి. అలా ఈ మొక్క వేగంగా ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందుతుంది. పార్థీనియం కత్తిరించిన లేదా విరిగిన భాగాల నుండి తిరిగి పెరిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. దాని అల్లెలోపతిక్ ప్రభావాలు మరియు కీటకాలు మరియు వ్యాధులు వంటి సహజ శత్రువులు లేకపోవడం భారతదేశంలో వేగంగా వ్యాప్తి చెందడానికి రెండు ముఖ్యమైన కారకాలు.పువ్వులపై ఉండే పుప్పొడి టమాటా, వంకాయ, వంటి మొక్కలపై పడడంతో పువ్వులు, పిందెలు రాలిపో తాయి. తామర పురుగులకు ఇది నివాసంగా ఉంటుంది పంటకు వేసిన ఎరువుల సారాన్ని పీల్చేస్తుంది. నత్రజని మరియు సూక్ష్మ ధాతువుల శాతం ను తగ్గి స్తుంది. మొక్కజొన్న, గోధుమ, ఆపరాలు, మల్బరి తోటలు, మామిడి తోటల్లో ఎక్కువగా పెరుగు తుంది.ంగా పశువులు ఈ మొక్కలను తినవు. పొరపా టున గడ్డితో పాటు పశువులు వయ్యారిభామను తింటే ఆ పశువుల పాలు తాగిన వారికి జ్ఞాపక శక్తి దెబ్బతింటుంది. ముఖ్యంగా వీటిని తిన్న పశువుల జీర్ణక్రియ, కిడ్నీ, లివర్ అన్నవాక క్రియలు దెబ్బతింటాయి. చివరికి మృత్యువాత పడతాయి. వయ్యారి భామ వలన మనుషులపైన ప్రభావం... మనుషులకు ప్రమాదకరమైనటు వంటి శ్వాసకోశ వ్యాధులు వస్తాయి. ఈ మొక్కల పుప్పొడిని పిలిస్తే జలుబు, కళ్ళు ఎర్రబడడం కనురెప్పలు వాపు వస్తాయి. దురదలు, తుమ్ములు వచ్చి చర్మంపై మచ్చలు ఏర్పడతాయి.నివారణ చర్యలు.. మొక్కలను కేవలం రసాయనక పురుగు మందులతో మాత్రమే అరికట్టలేము.పంట పొలాలలో మొలిచిన ఈ మొక్కలను పూత పూయకముందే బురదలో కలియదున్నాలి. పూతకు ముందే వేళ్ళతో సహా పీకి తగలబెట్టాలి. తంగేడు చెట్టు ఉన్న ప్రాంతాలలో ఈ మొక్కమొలవదు. పొలాల గట్ల పైన, బంజరు భూములలో తంగేడు మొక్కలను నాటుకోవడం మేలు. ఈ కలుపు మొక్క పూత దశకు రాకముందే 10 లీటర్ల నీటికి ఐదు కిలోల ఉప్పు కలిపి ఆ ద్రావణాన్ని పిచికారి చేయాలి. ఇలా చేస్తే మొక్కలను నిర్మూలించవచ్చు. అక్షింతల పురుగులు ఈ మొక్కలను ఇష్టంగా పూర్తిగా తింటాయి. మొక్కను సమర్థంగా నివారిస్తాయి. అదేవిధంగా వయ్యారిభామ మొలకెత్తకాన్న ముందు ఫాసే 1.0-1.5 మెట్రిబుజిన్ 0.3-0.5 శాతం లేదా 2, 4 డి1.0-1.5 శాతం పిచికారి చేయాలి.

# వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తాం....!

## ముస్లిం మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం... రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 22 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలోని ఆస్తులను పరిరక్షిస్తూ ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం మా ప్రభుత్వం ముందుకు వెళ్తోందనితెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ అన్నారు. వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రమ్ గురువారం హైదరాబాదులోని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకము కలిశారు. శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ఇటీవలే వేములవాడ పట్టణ ముస్లిం కమిటీకి జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడుగా గెలుపొందిన మొహమ్మద్ అక్రమ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అజ్మతుల్లా హుస్సేన్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని వక్ఫ్ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని వక్ఫ్ భూములను సర్వే చేయించి ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై జిల్లా కలెక్టర్ తో చర్చించి రిజిస్ట్రేషన్ లను రద్దు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో బషీర్ భాయ్, కలీం పాషా, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీసు వాహనాలను తనిఖీ చేసిన సీపీ



**జ్యోతి నగర్ ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పోలీస్ కమీషనరెట్ పరిధి మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజీ) కమీషనరెట్ హెడ్ క్వార్టర్స్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ లలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు కు తెలియజేశారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు.

ఈ

# ఎన్టీపీసీ లిమిటెడ్ డైరెక్టర్ (హెచ్ఆర్)గా అనిల్ కుమార్ జడ్లీ నియామకానికి కేబినెట్ నియామకాల కమిటీ (ఏసీసీ) ఆమోదం .

ద

**జ్యోతి నగర్ ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
గతంలో ఎన్ టి పి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా పనిచేసిన అనిల్ కుమార్ జడ్లీ, ఎన్ టి పి సి డైరెక్టర్ హెచ్ ఆర్ నియమితులయ్యారు. ఆయన నియమకాన్ని కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది. దీంతో ఆయన ఎన్టిపిసికి కొత్త డైరెక్టర్ హెచ్ ఆర్ తన పదవి బాధ్యతలు స్వీకరించారు. చిన్న వయసులోనే ఎన్టిపిసి లో డైరెక్టర్ స్థాయికి ఎదిగిన అనిల్ కుమార్ జడ్లీ రామగుండం ఎన్టిపిసి లో కూడా పని చేశారు.

APAC News Network

एनटीपीसी NTPC



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను విజయవంతం చేద్దాం....!

## కళా సేవలో కళాతపస్వి యెల్ల పోశెట్టి గాయకులు కళాకారుల విభాగంతెలంగాణ రాష్ట్ర కన్వీనర్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 22 (అక్షరం న్యూస్):**
జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమైక్య వేములవాడ నృత్య కళానికేతను ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ 33 జిల్లాల చైతన్య యాత్రలో భాగంగా ఈ నెల 25వ. తేదీన ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలలోని సిరిసిల్ల వేములవాడ జగిత్యాల కరీంనగర్ పెద్దపల్లి మంతిని గోదావరిఖనిలో జరుగు చైతన్యా యాత్ర ఉద్యమ కారులో మేధావులు విద్యావేత్తలు కవులు రచయితలు కళాకారులు ఉద్యమ నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాము రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఉదయం 10 గంటలకు అలాగే వేములవాడ తిప్పాపూర్ బస్టాండులో తెలంగాణ తల్లివిగ్రహం వద్ద ఉద్యమకారులకు స్వాగతం పలుకుతూ పోస్టర్ ఆవిష్కరణ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాజన్న దర్శనంఆరవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉద్యమ కారుల ఆత్మీయ గాన సన్మానం గోడ పత్రికను ఆవిష్కరణ జరుగును చైతన్య యాత్ర మొదలయి రాజన్న దర్శనం అనంతరం వేములవాడ పట్టణంలోని సి.నారాయణ రెడ్డి కళ మందిరం నందు ముగుస్తుంది తెలంగాణ ఉద్యమకాలపురం ఆరవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ గణ సన్మానం గోడపత్రిక ఆవిష్కరణ జరుగును వచ్చేనెల సెప్టెంబర్ 27 శుక్రవారం ఉదయం11 గంటలకు సికింద్రాబాద్ లోని హరిహర కళభవన్ నందు జరుగు కార్యక్రమంలో విజయవంతం చేయగలరని కోరుచున్నాము ఇందులో పాల్గొన్న కళా సంస్థ న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్, కళా సమస్త సలహాదారులు బొజ్జ కనకయ్య, జిల్లా సమైక్య గౌరవాధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షులు సావన పల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, జిల్లా సమాఖ్య కోశాధికారి బుర్రి శంకరయ్య, గౌరవ అధ్యక్షులు కనపర్తి హన్మాండ్లు, నృత్య కళ నీకేతన్ మన్వాడ లక్ష్మి నారాయణ, సేవాసంస్థ ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజేశం గౌడ్, గాయకులు వెదురే రవి గౌడు, మామిళ్ళ సత్తయ్య, చిలుముల రమేష్ చారి, అన్నారపు హరీష్, గరిగంటి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేసింది పావలా... రైతులను ధోకా చేసింది వంద శాతం




**ఏ ఆంక్షలు లేకుండా రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలి**

**రైతన్న ల కోసం ఎన్నో ప్రాజెక్టులు కట్టి నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే**

**మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ పై భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు**

**ఎన్నికల హామీని విస్మరించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాజీ మంత్రి: వనమా వెంకటేశ్వరరావు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగష్టు.22/ అక్షరం న్యూస్**

ఏ ఆంక్షలు లేకుండా రైతులకు పూర్తి రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. గురువారం కొత్తగూడెం మాజీ మంత్రి ,మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధ్వర్యంలో బీఆర్ ఎస్ శ్రేణులు రైతు రుణమాఫీ పై భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సెంటర్ లో గల అమర వీరుల స్థూపానికి ఘననీవాలి అర్పించి అనంతరం పోరు బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ రైతులకు రుణమాఫీ చేసింది ...పావలా , రైతులను ధోకా చేసింది మాత్రం వంద శాతమని దుయ్యబట్టారు. ఎంతోమంది అమరుల త్యాగఫలమే తెలంగాణా రాష్ట్రమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సరైన సౌకర్యాలు లేక రైతులు మరియు తెలంగాణా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొంత మందికి మాత్రమే రుణమాఫీ చేసి, మరికొంత మందికి రుణమాఫీ చేయకపోవడం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకొనే పరిస్తితి నెలకొందని, రైతుల కొరకు ఎన్నో ప్రాజెక్టులు కట్టి నీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీని విస్మరించిందని, ఇదే అంశంపై బీఆర్ఎస్ నేతలను నోరు మెదపకుండా దుర్భాషలాడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగిన సహించేది లేదని, రైతు పక్షపాతిగా నేను ఎప్పుడూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, పిలిస్తే ఆ దేవుడు పలుతాడోలేడో తెలియదు కానీ, వనమన్న అని పిలిస్తే మీ వెంటే ఉండే మీ శ్రేయోభిలాషి నేను ఉన్నానన్నారు. రైతులకు రుణమాఫీ అనేది దశలవారీగా కాకుండా ఒకేసారిగా రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ సకాలంలో రుణమాఫీ చేయాలని ,చేయనియెడల పెద్ద ఎత్తున పోరుబాట కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ ప్రభుతానికి సరైన గుణపాఠం చెబుతామని మాజీ మంత్రి వనమా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతలక్ష్మి, కీలారి నాగేశ్వరావు, మాజీ ఎంపిపి లు బాధవత్ శాంతి, భూక్యా సోనా, మడిగా సరస్వతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, పాల్వంచ బీఆర్ఎస్ నాయకులు కాంపేల్లి కనకేష్, దాసరి నాగేశ్వరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపూరి రాజుగౌడ్, పార్టీ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, పూసల విశ్వనాథం, కనగల బాలకృష్ణ పాల్గొన్నారు.

# న్యాయం కోసం యువతి పోరాటం

**నెల రోజులుగా యువకుడి ఇంటి ముందు బైఠాయింపు**

**మోసం చేశారని యువతి ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు -పరారీలో యువకుడు.. ఆచూకీ కోసం వెతుకుతున్న పోలీసులు**



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్ట్ 22(అక్షరం న్యూస్):**

తనను ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి, తనతో సహజీవనం చేసి యువతిని మోసం చేయడంతో సదరు యువతీ నెల రోజులుగా యువకుడు ఇంటిముందు బైఠాయించిన ఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన బొల్లంపల్లి రంజిత్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీతానగరం మండలం చిన్న కొండపూడి గ్రామానికి చెందిన చిడిపి చంద్రకళ 2011 నుండి ప్రేమించుకున్నారు. రాజమండ్రిలోని ఓ ఆసుపత్రిలో పనిచేస్తూ, ఆరేళ్లుగా సహజీవనం చేశారు. కాగా జులై 9 న తన సొంత గ్రామం ముల్కనూర్ వెళ్లి వస్తానని చెప్పి వచ్చిన బొల్లంపల్లి రంజిత్ తర్వాత పత్తా లేకుండా పోయాడు. రోజులు గడుస్తున్న రాకపోవడంతో చంద్రకళ ముల్కనూరు చేరుకుంది. గత నెల రోజులుగా కుటుంబ సభ్యులతో కలిసి రంజిత్ ఇంటి ముందు బైఠాయించి, తనకు న్యాయం చేయాలని వేడుకుంటుంది. ప్రియుడు రంజిత్ ఆచూకీ కోసం ఎదురుచూస్తుంది. రంజిత్ కుటుంబ సభ్యులే అతన్ని దాచి ఉంచారని సదరు యువతీ ఆరోపిస్తుంది.యువతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు ..ప్రేమ పేరుతో మోసపోయిన చంద్రకళ ఈ నెల 20 న ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై సాయిబాబు దర్యాప్తు చేపట్టి బొల్లంపల్లి రంజిత్ తో పాటు నలుగురు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న యువకుడి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. తనకు న్యాయం జరిగేలా చూడాలని బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సైతం బాధితురాలు వినతిపత్రం సమర్పించి వేడుకుంది. బాధితురాలకు పలు సంఘాల నాయకులు మద్దతుగా నిలుస్తున్నారు.

## అర్ధరాత్రి దారుణ హత్య కు గురైన మాజీ హెూంగార్డు





**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 22 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కోలానూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులతో హత్యకు గురైన మాజీ హెూంగార్డు మాటూరి విజయ్ స్థానిక వివరాల్లోకి వెళ్తేకొలనూరు. గ్రామానికి చెందిన మాజీ హెూంగార్డు .మాటూరి విజయ్ .కొద్ది సంవత్సరాల క్రితం విధులు నిర్వహిస్తూ ఓ యాక్సిడెంట్లో వివాదంలో చిక్కుకున్న సందర్భంగా అధికారులు అతనిని హెూంగార్డు ఉద్యోగం నుండి తొలగించారు మృతుడు విజయ్ భూమి విషయంలో పలు కుటుంబ సభ్యులతో తరచుగా గొడవ జరుగుతూ ఉండేదని భూమి గొడవలే ఈ హత్యకు కారణమని గ్రామస్తులు చెబుతున్నారు అర్ధరాత్రి అత్య విషయం తెలుసుకున్న ఎసిపి కృష్ణ యాదవ్ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పొత్కపల్లి ఎస్సై జి అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు వి నేపథ్యంలో ఏసీపీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ నిందితులను త్వరలోనే పట్టుకుంటామని నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## తెలంగాణ రైతంగాన్ని దగా చేసింది రేవంత్ సర్కార్

**కేసీఆర్ పాలనలో రైతు ముఖంలో అనందం... కాంగ్రెస్ పాలనలో కన్నీళ్లు**

**వంద శాతం రుణమాఫీ జరిగేదాకా వదిలేది లేదు**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**జ్యోతి నగర్ ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్నికల్లో తెలంగాణ రైతంగానికి వంద శాతం 2 లక్షల రుణమాఫీ చేస్తాన ని హామి ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ 40 శాతం మంది మాత్రమే రుణమాఫి చేసి రైతంగాన్ని దగా మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిని నేరవేర్చేదాకా వదిలేదిలేదని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు ఎలాంటి అంక్షాలు లేకుండా రైతులకు 2 లక్షల రుణమాఫీ కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రైతు ధర్నా కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ చెపట్టారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసారు. అనంతరం అయన మాట్లాడుతూ...ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 40 శాతం మాత్రమే రుణమాఫీ చేసి రైతులను మోసం చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఒక మాట... ఎన్నికలు అయ్యాకా మరో మాట... ఓడ దాటే వరకు ఓడ మల్లన్న... ఓడ దాటినా తర్వాత బోడ మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. తొలి సిఎం కేసిఆర్ పాలనలో రైతుల ముఖాల్లో అనందం నిండితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో రైతులకు కన్నీరు మిగిలిందన్నారు. కేసీఆర్ గారి పాలనంతా రైతు సంక్షేమం అభివృద్ధి సాగిందన్నారు. తెలంగాణ ప్రాంత రైతులందరు సిఎం రేవంత్ రెడ్డి పై కన్నెర్ర చేసారని రుణమాఫీలో ఇంకా జ్యాపం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు తగిన బుద్ధి చెప్పేందుకు రైతులు సిద్దంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. రైతుల పక్షాన పోరాటం చేయాడానికి తొలి సిఎం కేసిఆర్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొట్లాడుతున్నరని రైతు రుణమాఫీ అమలు అయ్యేదాక బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పటీసీ ఆముల నారాయణ బాదె అంజలి గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణీ నాయకులు జె.వి రాజు నారాయణదాసు మారుతి రాకం వేణు మేడి సదయ్య చల్లగురుగుల మెగిళి పిల్లి రమేష్బోడ్డుపల్లి శ్రీనివాస్నూతి తిరుపతి అల్లం రాజన్న ధరని రాజేష్ చెలకలపల్లి శ్రీనివాస్ బోడ్డు రవీందర్ అచ్చే వేణు ఆడప శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ నీరటీ శ్రీనివాస్ జిట్టవేనీ ప్రశాంత్ కుమార్ చింటూ ఇరుగురాళ్ల శ్రావన్ ముద్దసాని సంధ్యా రెడ్డి తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ కొల సంతోటష్ కిరణ్ జీ పాలడుగుల కనకరాజ్ ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు అండగా రోడ్డెక్కిన బిఆర్ఎస్

**- రుణమాఫీ చేయాలంటూ రాస్తారోఖో.**



**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు 22/అక్షరం న్యూస్:-**

ఎన్నికల్లో హామీలు ఇచ్చిన విధంగా ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులకు అండగా నిలిచారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ప్రధాన రహదారిపై ధర్నా,రాస్తారోకో చేశారు.తొలుత ర.భ అతిథిగృహం ఆవరణలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం అంబేద్కర్ సెంటర్లోని ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని,రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమచేయా లని నినదించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గంప రాంబాబు,సీనియర్ నాయ కులు గొడవర్తి నరసింహ మూర్తి మాట్లాడుతూ.. అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు.అధికారంలోకి రాగానే ముఖ్య మంత్రి,ఉపముఖ్య మంత్రి,మంత్రులు పొంతన లేని మాటలతో రైతులను మభ్యపె డుతూ మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడిచిన ప్పటికీ పూర్తిస్థాయిలో హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు.అస్పష్ట రుణమాఫీతో చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పంట కాలం సగం గడిచినప్పటికీ రైతు భరోసా నిధులను ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు.రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ప్రదర్శ నగా వెళ్లి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దారు మహేందర్ కు అందిం చారు.నాయకులు ముడుంబా శ్రీను,చిడెం రవి, అధికార ప్రతినిధి దర్ర దామోదర్,రామెళ్ళ మో హన్రావు,సాంబశివరావు,చిట్టెం రవి,బొల్లె చలమ య్య, మాజీ సర్పంచ్ లు,సూరి బాబు,పూజారి ఆదిలక్ష్మి, శ్రీదేవి,మహిళ నాయకురాలు జాన కమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు అతని మెగా కుంభకోణంపై విచారణ జరపాలి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్




**జ్యోతి నగర్ ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

లిఅల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఆధాని మెగా కుంభకోణం పై విచారణ జరపాలి, సెబీ చైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలి, సెబీ చైర్మన్ రాజీనామా చేయాలి, దోషులకు చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్లతో హైదరాబాద్ లోని గన్ పార్క్ నుండి చేపట్టిన భారీ నిరసన ర్యాలీ లో పాల్గొని అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మరియు మంత్రులతో, ఎమ్మెల్యేలతో, ప్రజాప్రతినిధులతో కలిసి ఈ.డి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో లిగౌరవ రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**

-మండలంలోని కోటిలింగాల లోని స్తంభంపల్లి గ్రామ మహాత్మా జ్యోతి బాపులే గురుకుల పాఠశాలను ఆర్.డి.ఓ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తనిఖీ చేశారు.గురుకుల పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతు ల ను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపా యాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఇందులో భాగంగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్లకు డోర్ లను, మెస్ డోర్స్, చిన్న చిన్న మరమ్మతులను చేయించాలని అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్ షెడ్ నిర్మాణానికి ఎస్టిమేషన్ సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రిన్సిపల్ మరియు టీచర్లతో విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ మధు సుధన్, తహసీల్దార్ శేఖర్ ,ఎంపిడిఓ రవీందర్ రెడ్డి,ఆర్ ఐ రాజేశ్వరి,పాఠశాల ప్రిన్సిపల్ పి హరిత, గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్‌కు ఘనంగా సన్మానం.



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 22:**

ఇటీవల నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ అమీర్అలీఖాన్ ను జనగామ మైనార్టీ నాయకులు గురువారంహైదరాబాద్ లో ని సియాసాత్ కార్యాలయంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భ ంగా ఆమీర్ అలీ ఖాన్ ను ఘనంగా సన్మానించి, పుష్పగు చ్ఛం అందజేశారు టీపీసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్, సీనియర్ న్యాయవాది మహమ్మద్ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ముస్లిం నాయకులు ఎండీ రాయిస్ అహ్మద్ , ఎండీ రాఫెల్ మెటీన్ అడ్వకేట్ . ఎండీ అబ్దుల్ నయీమ్,అర్షద్ హుస్సేన్ ఫర్హాట్ సల్మాన్ , తదితరు లు ఉన్నారు.

## గ్రూప్ 1లో ఉద్యోగం సాధించిన యువకుడికి ఘన సన్మానం....!



**రాజన్న సిరిసిల్ల ఆగస్టు - 22 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలకొడుకులు చూద్దామని సంబరపడ్డ తండ్రి బస్సు ఢీకొట్టడంతో పరలోకానికి ప్రయాణం అయ్యాడు కిష్టంపేట గ్రామానికి చెందిన సుధీర్ మొన్నటి రోజు వెలువడిన గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించిన సుధీర్ ను కిష్టంపేట గ్రామస్తులు గురువారం రోజున ఘనంగా సన్మానించారు.గడ్డం సత్తయ్య-సుజాత దంపతుల కుమారుడు సుధీర్ ఇటీవల వెలువడిన నోటిఫికేషన్ ఫలితాల్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన సందర్భంగా గ్రామస్తులు యువకుడిని అభినందించి సన్మానించారు గ్రామస్తులు మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్ మాట్లాడుతూ.. సుధీర్ ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని అలాగే ఉద్యోగ వృత్తిలో మచ్చలేని ఉత్తమ ఆఫీసర్ గా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు, కొమ్ము రమేష్, బాణాల గంగారెడ్డి , అంబిరి నరేష్, కల్పనా, నాయకులు డాక్టర్ ఇస్మాయిల్,వుగిలే (పెద్దోళ్ళ )శ్రీను, వుగిలే ప్రశాంత్, బాణాల లక్ష్మ రెడ్డి, పకిడే గోపాల్ పాల్గొన్నారు.

## స్వయంశక్తితో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 22:**
మహిళలు స్వయంశక్తితో ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి సాధిం చాలని మండల పశు వైద్యాధికారి అశోక్ అన్నారు. మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా రఘునాథపల్లి, నిడిగొండ క్లస్టర్ పరిధిలోని మహిళ సంఘాల సభ్యులకు పాడి పశువులు, పెరటి కోళ్ల పెంపకంపై మండల కేంద్రంలో గురువారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి అశోక్ మాట్లాడుతూ పాడి పశువులతో పాటు పెరటి కోళ్ల పెంపకం చేపట్టి మహిళలు ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపర్చుకోవాల్సిన అవశ్యకత గురించి వివరిం చారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపిఎం సారయ్య, సీసీలు భాగ్యలక్ష్మి, ఎల్లస్వామి. స్త్రీనిధి మేనేజర్ రమ్య, స్వరూప, హైమావతి, అరుణ, పావని, శ్రీమతి, రమ. కీర్తనప నర్మద, కవిత తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ముందు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 22:**
అర్హులైన రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు గురువారం ధర్నా నిర్వహిం చారు. దీంతో సర్వీస్ రోడ్డుపై కొద్ది సేపు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డా. పోలీసులు ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించి అనంతరం సొంత పూచికత్తుపై వదిలేశారు. ఈ సందర్భంగాబిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడువారాల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నప్పటికీ, ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఆయన అన్నారు, రైతు రుణమాఫీని అందరి రైతులకు వర్తింపజేయాలని అన్నారు, లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముసిపట్ల విజయ్, కావటి రాజయ్య, దుర్గాప్రసాద్ సత్తయ్య, రాసమల్ల కొంరయ్య, రాజు, గైని శ్రీనివాస్, నర్సయ్య, యాదగిరి, శ్రీకాంత్, మడ్లపల్లి రాధాకృష్ణ, కావటి రవి తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీపై ఆందోళన చెందవద్దు..పరికపల్లి శ్రీనివాస్

**2 లక్షల వరకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది ..**
**సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారులను కలవాలి.**
**మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ..**

**ఖమ్మం/ వైరా ఆగస్టు 22 (అక్షరంన్యూస్)**




21 సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీలో ఆలస్యం జరిగిన రైతులకు రుణమాఫీ చేసే భాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడతల వారీగా వారి ఖాతాలో డబ్బులు జమ చేశామని, మరల రైతులు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఇచ్చేలా తమ ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారనీ అన్నారు. కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని, దీన్ని రైతులు గమనించాలని కోరారు. గత పదేళ్లలో రైతులు రుణమాఫీ పేరిట ఆగం అయ్యారని, ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులకు న్యాయం చేస్తుంటే దాన్నిచూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం లాగా లక్ష రుణమాఫీకి ఐదేండ్ల సమయం తీసుకోలేదని, అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ఇచ్చిన మాట తప్పకుండా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రుణమాఫీ కానీ రైతులు అందోళన చెందవద్దని సంభందిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని అన్నారు.

# కొడుకులు చూద్దామని సంబరపడ్డ

## తండ్రి బస్సు ఢీకొట్టడంతో పరలోకానికి ప్రయాణం అయ్యాడు

**ఓదెల/ పెద్దపల్లి జులై 22(అక్షరం న్యూస్)**





18 సంవత్సరాల తర్వాత కుమారుడు జన్మించడంతో ఈ మధ్య బారసాల ఘనంగా చేశారు కుమారుడిని చూడాలని బయలుదేరిన తండ్రి బస్సు రూపంలో యమలోకానికి తీసుకెళ్లాడు ఇక ఆ బాలుడి పరిస్థితి ఏమిటి ఎవరిని పిలవాలి నాన్నా అని ఈ ఘటనపై హృదయాలు కదిలిపోయే దృశ్యాలను చూసి పలువురు కంటి నీరు ఆగలేకపోయింది వివరాలకు వెళ్తే మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో సింగరేణి కార్మిక విధులు నిర్వహిస్తున్న పెండ్లి రంజిత్ కుమార్ జీలకుంట గ్రామానికి చెందిన అమ్మాయి పెళ్లి చేసుకున్నాడు 18 ఏళ్ల నుంచి సంతానం లేక అవస్థలు పడ్డాడు లేక లేక కొడుకు పుట్టడంతో ఈ మధ్యలోనే ఘనంగా బారసాల జిలకుంట గ్రామంలో నిర్వహించారు ఈ తరుణంలో మళ్లీ ఒకసారి తన బాబును చూడడానికి బైక్పై వస్తుండడంతో పొత్కపల్లి చెరువు మూలమలుపు దగ్గర జమ్మికుంట నుండి సుల్తానాబాద్ కి వెళ్తున్న హుజురాబాద్ డిపో ఆర్టీసీ బస్సు ఏపీ 15 %ఓ0088 % నెంబర్ గల బస్సు ఎదురుగా వచ్చిన బైకును ఢీకొనడంతో పెండ్లి రంజిత్ తీవ్ర గాయాలైనాయి వెంటనే స్థానికులు 108 లో హాస్పటల్ తరలిస్తున్న తరుణంలో మార్గమధ్యలో మృతి చెందాడు పెండ్లి రంజిత్ కుమార్ తన అత్తగారిల్లు జిలకుంట గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి18 సంవత్సరాల తర్వాత తనకు కొడుకు జన్మించాడని సంతోషంతో జీలకుంట గ్రామానికి వస్తున్న తరుణంలో ప్రమాదం చోటు చేసుకుంది వెంటనే పొత్కపల్లి ఎస్సై జి అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని విచారణ చేపట్టి బస్సును పోలీస్ స్టేషన్కు తరలించారు చాలా రోజుల తర్వాత కొడుకు పుట్టాడని తండ్రి సంతోషం ఎక్కువ రోజులు నిలువలేకపోయింది అని కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు అందర్నీ కలిసి వేసింది.

# రాజన్న ఆలయంలో ఏసీబీ సోదాలు....!

**పలు విభాగాలో తనిఖీలు నిర్వహించిన అధికారులు.**
**మెట్రాలజీ ఫుడ్ సేఫ్టీ, ఏసీబీ అధికారుల దాడులు.**
**నివేది తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తాం.**
**ఏసిబి డిఎస్పి రమణమూర్తి.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 22 (అక్షరం న్యూస్):**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఏసీబీ డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో గురువారం సోదాలు నిర్వహించారు. ఏసిబి,మెట్రాలజీ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆలయంలోని ప్రతి విభాగంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు . లడ్డు తయారీలో సరుకులు నిలువలను తూకం వేశారు. ఆలయంలోని పలు విభాగాలపై ఫిర్యాదులు, ఆరోపణల నేపథ్యంలో తనిఖీలు నిర్వహించినట్లు డిఎస్పి తెలిపారు. ఆలయంలోని అన్నదాన సత్రం, లడ్డు తయారీ విభాగం, గోదాం, సానిటేషన్ విభాగం, ఆడిట్ తదితర విభాగాల్లో సోదాలు నిర్వహించి పలు ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. నివేదికను తయారు చేసి ప్రభుత్వ ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. లడ్డు, పులిహోర తయారీలో వాడుతున్న కాజు, బాదం, కిస్మిస్,పప్పులు మొదలగు వస్తువులు నాసిరకం వాడుతున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లడంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విచారణ చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. ఏసీబి అధికారుల ఏకకాలం దాడులతో రాజన్న ఆలయ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. ఎసిబి అధికారుల విచారణ ఎంతమంది అధికారుల మెడకు చుట్టు కుంటుందోనని ఆలయ ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు. ఈ దాడుల్లో సిఐలు తిరుపతి, కృష్ణ కుమార్ ఉన్నారు.

# చుక్క నీరు చేరలేదు పరిహారం రాలేదు

**సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ భూ నిర్వాసితులకు మంత్రి తుమ్మల ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి..**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/వైరా ఆగస్టు 22 (అక్షరంన్యూస్)**
ఏన్కూరు:- సీతారామ ప్రాజెక్టు పంపు హౌజ్ లు ఆగస్టు 15 ప్రారంభం చేసిన సాగర్ లింక్ కెనాల్ కు ఒక చుక్క నీరు చేరలేదు అని భూ నిర్వాసితులకు పరిహారం రాలేదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.గురువారం తెలంగాణ రైతు సంఘం బృందం లింక్ కెనాల్ ను పరిశీలన చేసింది.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు బాలాజీ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ పనులు పూర్తి కావడానికి మరో రెండు సంవత్సరాలు పైగా సమయం పడుతుంది అని అప్పటి వరకు పూర్తి అయిన కాలువలు ద్వారా సాగర్ ఆయకట్టు పరిధిలో కొన్ని మండలాల్లో సాగు భూములకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ ను ఏన్కూరు మండలం సాగర్ కాలువ హైడ్ రెగ్యులేటరీ వద్ద అనుసంధానం చేయుటకు లింక్ కెనాల్ 8 కిలోమీటర్ల నిర్మాణం చేయుటకు సంకల్పించి భూ సేకరణ గేజిట్ నోటిఫికేషన్ లేకుండా పరిహారం అవార్డు ప్రకటించకుండా పనులు ప్రారంభం చేసింది అన్నారు.రైతులు కాలువలు నిర్మాణం పై అభ్యంతరం వ్యక్తం చేశారు ఉద్యమం ప్రారంభం కావడం తో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చోరవ చూపి రైతులకు సరైన నష్టపరిహారం అందించే హామీ ఇచ్చారు, ఆగస్టు లో సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి చేతులు మీదుగా పరిహారం అందిస్తామని మాట ఇచ్చారు. జిల్లా లో సినీయర్ మంత్రి తుమ్మల పై ఏన్కూరు ప్రాంత రైతులకు ఉన్న గౌరవం తో భూమి పరిహారం అందించకుండనే కాల్వలు నిర్మాణం కు రైతులు పూర్తిగా సహకరించారు కానీ ముఖ్యమంత్రి ఆగస్టు 15 ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించి సీతారామ ప్రాజెక్టు పూసు గూడెం పంపు హౌజ్ ప్రారంభం చేసి వైరా నియోజకవర్గ కేంద్రం లో సాగు కు జీవం రైతుకు ఊతం సభ లో పాల్గొన్న లింక్ కెనాల్ భూ నిర్వాసితులకు పరిహారం పై ఏలాంటి స్పష్టత ఇవ్వలేదు అని రాంబాబు, బాలాజీ అన్నారు.ఏన్కూరు మండలం లో హిమామ్ నగర్ , ఏన్కూరు రేపల్లె వాడ జూలూరుపాడు మండలం లో వినోబా నగర్ లో రెండు పంటలు పండి ఆధిక దిగుబడులు వచ్చిన సారవంతమైన భూములు లింక్ కెనాల్ కోసం 100 ఎకరాలు భూ సేకరణ జరిగింది అని ఎకరాకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం ఏబై లక్షల రూపాయలు పరిహారం అందించాలి అని కోరారు, పామ్ ఆయిల్ తోటలు కాల్పోయిన రైతులకు నాలుగు సంవత్సరాల పెంచిన తోట లో ఒక చెట్టు కు 2001 చట్టం ప్రకారం మూడు, నాలుగు వందల రూపాయలు పరిహారం లెక్క వేయడం సరికాదని ఒక ఎకరం విస్తీర్ణంలో 57-60 పామాయిల్ మొక్కలు పెంచడం జరుగుతుంది నాలుగు సంవత్సరాల కౌలు ఎకరాకు ఒక లక్ష ఇరవై వేల రూపాయలు అవుతుంది మొక్కు రెండు వేల కౌలు ఖర్చు, ఎరువులు పురుగుమందులు కూలీల, సాగు నీరు నాలుగు సంవత్సరాల ఖర్చు కలిపి అదనంగా మూడు రేట్లు కలిపి పామాయిల్,ఇతర పండ్ల తోటలు పరిహారం అందించాలి అని రాంబాబు బాలాజీ డిమాండ్ చేశారు భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలి అని లేకపోతే రైతు ఉద్యమం తప్పదు అని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దోంతిబోయిన నాగేశ్వరరావు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తమ్మినేని వెంకటయ్య,గుండా సత్యనారాయణ రెడ్డి రేపల్లె వాడ మాజీ ఎంపిటిసి భూక్యా లక్ష్మా, గార్లఒడ్డు సోసైటి వైస్ చైర్మన్ రేగళ్ళ తిరుమల రావు, ఇంజం వేణు,ఇటికాల లెనిన్ రాయమాధరం మాజీ సర్పంచ్ కోడెం బిక్షం, నామా కృష్ణారావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 22(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్, పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. చంద్రయాన్-3 మోడల్ తయారీ, ఎన్సీఈఆర్టీ స్పేస్ మోటివేషనల్ వీడియోల ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. విద్యార్థులకు వైజ్ఞానిక అంశాల గూర్చి ఉపాధ్యాయులు వివరించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ బండి కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తిరుపతి, రమాదేవి, షబానా సుల్తానా, నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.



## బస్టాండ్ నుండి పోస్ట్ ఆఫీసు వరకు సైడ్ కాలువ లేకపోవడంలోని ఆంతర్యమేంటి

సైడ్ కాలువను పునరుద్ధరించాలి –బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి :యెర్రా కామేష్



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.22/ అక్షరం న్యూస్:

కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో గల బస్టాండు వద్ద నుండి పోస్ట్ ఆఫీస్ వరకు సైడ్ కాలువను పునరుద్ధరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... స్థానిక బసవయ్య కాంప్లెక్స్ నుంచి పోస్ట్ ఆఫీస్ వరకు గల జాతీయ రహదారి పక్కన కాలువ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై ఆగుతుండడంతో వాహనదారులకు పాదచారులకు ఎంతో ఇబ్బందికరంగా ఉందని, కాలువపై నిర్మాణాలు చేసి కాలువను పూడ్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, కాలువను మూసివేసినా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారికి ఇరువైపులా కాలువలు ఉన్నా, జాతీయ రహదారి పక్కన 5 అడుగుల కాలువ వుండాలనే నిబంధన వున్నప్పటికీ బస్టాండ్ నుండి పోస్ట్ ఆఫీసు వరకు సైడ్ కాలువ లేకపోవడంలోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు. జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి బస్టాండు నుండి పోస్ట్ ఆఫీసు వరకు సైడ్ కాలువను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, వంగా రవిశంకర్, వినయ్, సోను పాల్గొన్నారు.

## అక్షర యోధుడు షహీద్ షోయబుల్లా ఖాన్

షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన కొత్తగూడెం జర్నలిస్టులు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.22/ అక్షరం న్యూస్

అక్షర యోధుడు షహీద్ షోయబుల్లా ఖాన్ అని ఆయన పోరాట పటిమను కొత్తగూడెం జర్నలిస్టులు కొనియాడారు. ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ, దేశ ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తన కలం ద్వారా రజాకార్ల అరాచకాలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టు యోధుడు షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం జర్నలిస్టులు ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్ట్ లు మాట్లాడుతూ షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించారని, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా జర్నలిజానికి అంకితమైన షోయబుల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమన్నారు. నిజాం నవాబు ప్రజాసంకట పనులను వార్తల రూపంలో లోకానికి చాటిచెప్పిన షోయబుల్లాఖాన్, తన ప్రాంత విముక్తి కోసం కంకణబద్ధుడై పనిచేశారని, అందుకే తెలంగాణ సమాజం ఆయనను నిరంతరం గుర్తుచేసుకుంటూనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ రవి, ఎం.డి. షఫీం, సురేష్, జంపన్న, అన్వర్, వినోద్, సతీష్, నరేష్, బాబన్న, కనకరావు, సత్యనారాయణ, మందా హనుమంతు, అఫ్జల్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు..



ఖమ్మం/ వైరా ఆగస్టు 22 (అక్షరంన్యూస్)

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్. మత్స్యశాఖలో ఉన్న పలు సమస్యల పై, నూతన సభ్యత్వాల పై ఎంపీ తో చర్చించి అధికారులతో మాట్లాడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడల నరేంద్ర నాయుడు, కోమట్లగూడెం సొసైటీ మత్స్యశాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు, ఉటుకూరి రంజిత్, పడిమల నరేష్, కావూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మండల అధ్యక్షుడిగా రాజు


జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 22:



జేపీ ఓబీసీ మండల అధ్యక్షుడిగా మండలంలోని మేకలగట్టు గ్రామానికి చెందిన చెవ్వ రాజు నియమితుల య్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం చెవ్వ రాజు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి బీజేపీని మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. తన నియమాకానికి సహకరించిన బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ పాటు నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు

# నూతన భవనంలోకి మారిన ఏపీజీవీబీ బ్యాంక్





ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు 22/ అక్షరం న్యూస్:–

బ్యాంక్ ఖాతాదారుల సౌలభ్యం కోసం మండల కేంద్రంలోని జగదాంబ థియేటర్ సమీపంలోగల నూతన భవనంలోకి ఏపీజీవీబీ బ్యాంక్ ను మార్చినట్లు వరంగల్ రీజనల్ మేనేజర్ ఆర్ చైతన్యకుమార్ తెలిపారు. నూతన భవనంలోకి మార్చిన బ్యాంక్ ను గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ.. బ్యాంక్ ఖాతాదారుల సంఖ్య పెరగడంతో, ఇంతకాలం ఖాతాదారులకు సేవలందించిన భవనం ఇరుకుగా ఉండటంతో రద్దీగా ఉండేదని అన్నారు. నాణ్యమైన సేవలు అందించుటకు సిబ్బందికి అంతరాయం కలిగేదన్నారు. భవనం రెండవ అంతస్తులో ఉండడంతో వృద్ధులు, మహిళలు, వికలాంగులు మెట్లు ఎక్కి దిగడానికి ఇబ్బందులు ఎదుర్కునేవారని అన్నారు. నగదు చెల్లింపులకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్, ఇతర సిబ్బంది విధులు నిర్వహించుటకు నూతన భవనంలో ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయన్నారు. మరియు ఖాతాదారుల బంగారం దాచు కొనుటకు ప్రత్యేక భద్రత గల రూముల సౌకర్యం కూడా ఉందన్నారు. బ్యాంకు సేవలను పొందు టకు ఖాతాదారులకు ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా వారి సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచు కొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూతన భవనంలోకి బ్యాంకు మార్చడం జరిగిందని అన్నారు. ఖాతాదారులందరూ గమనించి నాణ్య మైన సేవలను వినియోగించు కోవాలని కోరారు. చీఫ్ మేనేజర్ వరంగల్, సీనియర్ మేనేజర్ ఆపరేషన్స్ వెంకటాచారి, బ్రాంచ్ మేనేజర్ వెంకటాపురం ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ కుమార్, క్యాషియర్, బ్యాంక్ మిత్రలు పాల్గొన్నారు.

## భూ భద్రతకు సమగ్ర సర్వే రూపొందించాలి 'దొండపాటి ..

ఖమ్మం/ వైరా ఆగస్టు 22 (అక్షరంన్యూస్)



భూ యజమానులకు భూ భద్రత పర్యవేక్షణ ఉండాలంటే ప్రభుత్వ ప్రభుత్వ భూ సమగ్ర సర్వే రూపొందించాలి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో 2024 రెవిన్యూ చట్టం ముసాయిదా అనే అంశంపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కొత్త రెవెన్యూ చట్టం ద్వారా భూ హక్కుదారులకు పట్టాదారు పాసుపుస్తకం టైటిల్ డిడ్ వచ్చేటప్పుడు సమగ్ర సర్వే నిర్వహించుకోవాలని వివరాలు సేకరించి పై అధికారులకు సమాచారాన్ని ఇవ్వడానికి వీలుండే పద్ధతుల్లో ఒక గ్రామస్థాయి రెవెన్యూ అధికారిని అవసరమని వారు ప్రభుత్వాని కోరారు. భూ పానీలు కాస్త కాలం కొనసాగించాలని సాదా కాగితాల మీద సాగులో ఉన్న వ్యవసాయ భూములకు ఎంజాయ్ మెంట్ చేసిసాదా బైనామా ద్వారా మళ్లీ నేటి వరకు దరఖాస్తులు తీసుకొని రైతులందరికీ ఇలాంటి ఖర్చు లేకుండా పట్టాదారుపాస్ పుస్తకాలు ఇవ్వాలని వారు ప్రభుత్వా నికి సూచించారు. గత ప్రభుత్వంలో ధరణి హడావుడిగా ఏర్పాటు చేసి భూ సమస్యలు తెచ్చి రైతులను ఇబ్బందులు పెట్టిన సంగతి తెలిసింది దాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామస్థాయి నుండి రైతుల అభిప్రాయాల ను తీసుకొని కొత్త చట్టాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కి తెలిపారు పాల్గొన్నారు.

## శుభకార్యాలలో, బాధితులను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ..

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 22 (అక్షరంన్యూస్)



గురువారం నాడు ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన గొర్రెల సంగమ అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్ . సోదరుడు సత్యనారాయణ యాదవ్– పద్మ ల కూతురు చి. మౌనిక– నాగరాజు మరియు కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన నల్లపునేని వినోద రావు – రాణి ల ఏకైక కుమారుడు సురేష్– దివిజ హరిత, సాతానిగూడెం గ్రామానికి చెందిన దుద్దుకూరి రంగారావు విజయలక్ష్మి ల ఏకైక పుత్రిక అఖిల–వరప్రసాద్, కామేపల్లి గ్రామానికి చెందిన వాసంశెట్టి వసంతరావు– విజయల కుమారుడు అవినాష్ – రవళి మరియు నెలకొండపల్లి మండలం ఆచార్ల గూడెం గ్రామానికి చెందిన జడ శ్రీనివాసరావు – శ్రీదేవి, ల కుమారుడు వినయ్ కుమార్– పావని ల వివాహ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరు ఆశీర్వదించారు. అంతేకాకుండా ఇటీవల బావిలో పడి మరణించిన పండితాపురం గ్రామానికి చెందిన ధర్మసోత్ నాగమణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భర్త ధర్మసోత్ కిషన్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాసాల మోహన్ రావు, షేక్ ఫతే మహమ్మద్, భానోత్ నరసింహ నాయక్,శీలం పుల్లయ్య కొమ్మినేని శ్రీను, కొమ్మినేని అప్పారావు జక్కంపూడి వెంకటేశ్వర్లు ఇంజ%శీ%వెంకటేశ్వర్లు, జలగం మంగపతి రావు, చిలకల లింగయ్య ఆవుల బాబు ఆవుల కొండయ్య, సుంకనబోయిన సత్యనారాయణ పెద్ద వెంకన్న, మల్లెల అనంత రాములు అంబటి పూడి సత్యం, వధూవరుల బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోభాలకు లొంగని నిబద్ధత గల కార్యకర్త మంకెన సైదులు..



సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.

ఖమ్మం/ వైరా ఆగస్టు 22 (అక్షరంన్యూస్)

ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చిన్నతనం నుండి మరణించే వరకు ఎర్రజెండా నీడలో నిబద్ధతతో పనిచేసిన మంకెన సైదులు ఆశయాల సాధన కోసం కృషి చేయడమే మనం ఇచ్చే నిజమైన నివాళని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. గురువారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన పార్టీ సీనియర్ కార్యకర్త, పార్టీ పట్ల పని పట్ల ఎంతో నిజాయితీగా వ్యవహరించే కామ్రేడ్ మంకెన సైదులు దశ దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి మంకెన సైదులు చిత్రపటానికి సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మంకెన సైదులు చిన్నతనం నుండి పార్టీ పట్ల ఎంతో అంకితభావంతో ఉండేవాడని, ఎర్ర జెండా గొప్పతనం, విలువను అర్థంచేసుకుని పార్టీ పని పట్ల ఎంతో నీతి, నిజాయితీతో పనిచేసేవారిని, పార్టీకి నష్టం కలిగించే విషయాలు ఏమైనా తన దృష్టికి వచ్చినచో వెంటనే పార్టీ నాయకులకు తెలియజేసేవాడని, చనిపోయే వరకు కూడా ఒక నిబద్ధత గల కార్యకర్తగా పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, కమిటీ సభ్యులు సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, లాలాపురం గ్రామ శాఖా కార్యదర్శి సంక్రాంతి పురుషోత్తమరావు, సంక్రాంతి నరసింహారావు, సంక్రాంతి చంద్రశేఖర్, ఇమ్మడి గోపాలరావు, షేక్ రహీం, చేపల సొసైటీ అధ్యక్షులు షేక్ రహీం, గ్రామస్తులు షేక్ నబి సాహెబ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.


## నూతన జంటలకు ఎంపీ రఘురాంరెడ్డి ఆశీర్వాదం..



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 22 (అక్షరంన్యూస్)

ఖమ్మం/కూసుమంచి/తిరుమలాయపాలెం: ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం పలు వివాహ వేడుకలకు వెళ్లి.. నూతన జంటలను ఆశీర్వదించారు. కూసుమంచి మండలం కొత్తూరు కు చెందిన బజ్జూరి ఉపేందర్ రెడ్డి కుమారుడి వివాహం పాలేరులోని బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా.. ఎంపీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మంలో కానూరి శ్రీనివాస్ కుమారుడి పెళ్లికి, తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో కొప్పుల దేవయ్య కుమారుడి వివాహ వేడుకకు హాజరై.. కొత్తజంటలను దీవించారు. అలాగే పాతర్లపాడు లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ, కొప్పుల చంద్రశేఖర్, మట్ట గురవయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, సూర్యనారాయణ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి సొసైటీలో రైతులకు రుణమాఫీ రుణాలు అందజేత



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 22 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీలో రుణమాఫీ పొంది నా పొందిన రైతులకు గురువారం సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి రైతులకు తిరిగి రుణాలు అందజేశారు. సొసైటీ పరిధిలో ఇప్పటివరకు 95 మంది రైతులకు 75 లక్షల రూపాయలను తిరిగి వారి ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు రుణమాఫీ వచ్చిన రైతులు సొసైటీ వద్దకు వచ్చి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రుణాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రమ్య, సూపర్వైజర్ ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.

## గిరిజన డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 22:**
గిరిజన డిక్లరేషన్ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ పురం యుగేందర్ కు అందజేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బానోతు రామకోటి నాయక్, కిషన్, కావటి ముత్యాలు, గాదె ఉపేందర్, చందర్ నాయక్, మహేష్,చెవ్వ రాజు, రంజిత్, అశోక్ పాల్గొన్నారు.

## తెలంగాణ చిరంజీవి యువత ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు

### మాతృ శిశు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదానం...



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 22 (అక్షరంన్యూస్)**
ఖమ్మం నగరంలో గురువారం మెగాస్టార్ చిరంజీవి 69వ పుట్టినరోజు వేడుకలలో భాగంగా తెలంగాణ చిరంజీవి యువత ఖమ్మం జిల్లా అధ్యక్షులు వీరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు . మొదట శ్రీనివాస థియేటర్ నందు కేక్ కటింగ్ ఆ తర్వాత మాతృ శిశు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా అభిమానులు మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని అలాగే మెగాస్టార్ చిరంజీవి వశిష్ఠ కాంబినేషన్లో తెరకెక్కుతోన్న చిత్రం 'విశ్వంభర సూపర్ బంపర్ హిట్ ఐ ఆ మూవీ వేడుకలను ఫ్యాన్స్ మధ్యలో జరుపుకోవాలని ఆకాంక్షించారు . అనంతరం బర్డే శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమం లో ఎండీ .సాదిక్ అలీ , గంగిశెట్టి శ్రీనివాస్ , సూరజ్ , మహేష్ , రామ్ చరణ్ ఫ్యాన్స్ నగర అధ్యక్షులు కొమ్ము విజేత , పవన్ కళ్యాణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు గడ్డం మహేష్ , లక్ష్మణ్ , జి వివిఎల్ నర్సింహారావు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

## అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి

### ఎంపీడీవో వీరేశం




**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 22(అక్షరం న్యూస్):**
వన మహోత్సవంలో భాగంగా నాటుదాం ఒక మొక్క.. అమ్మ పేరు మీద అనే నినాదంతో భీమదేవరపల్లి మండలంలో గురువారం అధికారులు మొక్కలు నాటారు. మండలంలోని ముత్తారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అమ్మ పేరుతో మొక్కలు నాటించారు. అమ్మ పేరుతో నాటిన మొక్క భవిష్యత్తులో మహావృక్షమై భవిష్యత్ తరాలకు నీడను, గాలిని అందిస్తుందని అధికారులు అన్నారు. నాటిన ప్రతి మొక్కకు అమ్మకు ఇచ్చే గౌరవాన్ని ఇవ్వాలని అధికారులు కోరారు. మండల పరిషత్ కార్యాలయం తో పాటు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎంపీ ఓ నాగరాజు, ఏపీవో కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, మధు, సంపత్, సురేందర్, అనంతరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మా రోశయ్య దంపతులు..



**ఖమ్మం/ వైరా ఆగస్టు 22 (అక్షరంన్యూస్)**
వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, యశోద దంపతులు గురువారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరాలోని మిట్టపల్లి ఫంక్షన్ హాల్ లో రాచబంటి విశ్వనాథం, శ్రీదేవి దంపతుల కుమారుడు వివాహ వేడుకలకు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కొనిజర్ల మండలం వెంకటాపాలెం గ్రామంలో జంగాల మంగయ్య, మంగమ్మ దంపతుల కుమారుడి వివాహ వేడుకకు హాజరై ఇరువురు నూతన దంపతులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఫాదర్ జయ ఆనంద్‌ను కలిసిన స్టీవెన్ లాజరస్..



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 22 (అక్షరంన్యూస్)**
కొత్తగూడెం ఆర్ సిఎం చర్చ్ ప్యారిస్ పీస్ గా నూతనంగా విచ్చేసిన ఫాదర్ జయ ఆనంద్ ని ఆర్సియం సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఫాదర్ ని శాలువాతో కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్ ఆయనను సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మోస్ట్ సంఘ సభ్యులు జూడ్ అంతోని, ఆర్కే రాజ్, ఫ్రాన్సిస్ జోసఫ్, శాంతిరాజ్, ప్రవీణ్ కుమార్, ఆల్ఫోన్స్ నాదన్ తదితరులు పాల్గొన్నారు.

# వరిలో జింక్ లోపాలపై అవగాహన

## కల్పించిన శాస్త్రవేత్త రవికుమార్

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 22 (అక్షరంన్యూస్)**





వరిలో జింక్ లోపం- యాజమాన్య పద్ధతులు ఖమ్మం జిల్లాలో ఈ వానాకాలం వరి సాధారణ విస్తీర్ణం 2. 83 లక్షల ఎకరాలు ఉండగా సుమారు 1.40 లక్షల ఎకరాల్లో సాగు చేయడం జరుగుతుంది. జిల్లాలో సాగు చేస్తున్న వారిలో కొన్ని ప్రాంతాల్లో జింక్ లోపం ఉన్నట్లుగుర్తించడం జరిగింది. రైతులు జింక్ లోపం యొక్క లక్షణాలను గుర్తించి, సకాలంలో యాజమాన్య పద్ధతులను పాటించవలసిందిగా కృషి విజ్ఞాన కేంద్రం వైరా కోఆర్డినేటర్ డాక్టర్ .రవికుమార్ వివరించారు.జింకులోపం లక్షణాలునాటిన రెండు రోజుల్లో వరిలో జింక్ లోపం లక్షణాలు పొలంలో పల్లపు ప్రాంతాల్లో వలయాకారముగా కనిపించడంమొదలవుతాయి.జింక్ లోపించినప్పుడు ఆకు మొదలు భాగంలో మధ్య ఈనె హరితం కోల్పోయి పసుపు రంగు వర్ణంలోకి పోతుంద అంటే ఆకుపచ్చ రంగు పోయి మొదలు పసుపు రంగుగా మారిపోతాయి తర్వాత కొనభాగం మామూలుగా ఆకుపచ్చరంగులో ఉంటుంది ఈ లక్షణాలు పైనుంచి 3 లేక 4వ ఆకుల్లో స్పష్టంగా కనిపిస్తుంది ముదురు ఆకుల్లో కూడా ఈ లక్షణంకనిపించవచ్చును. నల్ల నేలల్లో గనుక చూసినట్లయితే ఆకుపసుపు రంగులో కనిపిస్తాయి. అదే ఎర్ర నేలల్లో అయితే ముదురు ముదురు ఆకులు తుప్పు పట్టినట్లుగా ఉండటం ముఖ్య లక్షణాలుగా గమనించవచ్చును. ఆకులను పరిశీలించినట్లయితే ముదురు ఆకు చివరిలో మధ్య ఈనెలకు ఇరుపక్కల తుప్పు రంగు లేదా ముదురుఇటుక రంగు గల చిన్నచిన్న మచ్చలు విడిగా కానీ కలిసి గానీ వరి ఆకుల మధ్య కనిపిస్తాయి."జింక్ లోపం గల ఆకులు చిన్నవిగా నులుకుండే ఆకారంలో ఉంటాయి. ఆకులు పెలుసుగా ఉండి వంచగానే శబ్దం చేస్తూ విరిగిపోతాయి. కొత్తగా వస్తున్న ఆకులు చిన్నవిగా ఉంటాయి. వరిమొక్కలు. పిలకలు వేయటం తగ్గుతాయి. చౌడు భూముల్లో కొత్తగా సాగులోకి తెచ్చిన భూముల్లో జింకు లోపం తీవ్రంగా ఉన్నప్పుడు 25 నుంచి 40 రోజుల మధ్యలో చాలా మొక్కలు చనిపోతాయి.యాజమాన్య పద్ధతులు జింక్ లోపం నివారణకు నాట్లు వేసిన రెండు నుంచి ఐదు వారాల మధ్య పైరు మీద జింకు లోపాన్ని గుర్తిస్తే పొలం నుంచి పాత నీటిని బయటకు పంపించి కొత్త నీటిని లోపలికి పెట్టాలి.ప్రతి మూడు పైర్లకు ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ ను నాటే ముందు వేసి జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు.జింక్ సల్ఫేట్ ను ఆకరు దమ్ముకు ముందుగా వేసి బాగా కలియదున్నాలి. ఇతర రసాయన ఎరువుల్లో ముఖ్యంగాభాస్వరం ఎరువుతో కలిపి జింక్ సల్ఫేట్ ని వేయకూడదు, అందుచేత ఒకదాని తర్వాత ఇంకోటి రెండు మూడు రోజులగడువు ఇచ్చి వేయడం మంచిది.చౌడు భూముల్లో ఎకరాకు 40 కిలోల జింక్ సల్ఫేట్ ను వేయాలి.జింకు లోపం పైరు మీద గమనించిన వెంటనే జింక్ సల్ఫేట్ ద్రవణాన్ని రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారి చేయాలి.

# రైతులందరికీ రుణమాఫీ చేసేవరకు వదలం

### హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 22(అక్షరం న్యూస్):**
రైతులందరికీ రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వదలమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన రెండు లక్షల రైతు రుణమాఫీ హామీని ఆంక్షలు లేకుండా నెరవేర్చాలని డిమాండ్ చేసారు. అనేక ఆంక్షలతో రైతులకు రుణమాఫీ కొందరికే అందించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని విమర్శించారు. రైతులందరికీ రుణమాఫీ ఇచ్చేవరకు ఊరుకోబోమని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్కుల అనిత రమేష్, మాజీ జడ్పిటిసి వంగ రవి, మాజీ ఎంపిపి సంగ సంపత్, నాయకులు దార్న శ్రీనివాస్, మాడుగుల అశోక్, ఎల్తూరి ప్రభాకర్, శనిగరపు సదానందం, కండె చిరంజీవి, గొర్రె సదానందం, గద్ద కుమారస్వామి, ఏనుగు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలి..

**వైరా లో బిఆర్ఎస్ నాయకులు నిరసన..**
**ఖమ్మం వైరా ఆగస్టు 22 (అక్షరంన్యూస్)**



తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు యావత్తు తెలంగాణ రాష్ట్ర పార్టీ రైతుల పక్షాన రెండు లక్షల రుణమాఫీ కై ధర్నా నిర్వహించారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎలాగైనా గెలవాలని కాంక్షతో అనేక అబద్ధాలు, ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇస్తూ.. దానిలో భాగంగా తెలంగాణలోని ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి గెలిచిన మరుక్షణమే అనేక హామీలు తుంగలో తొక్కి రైతులను మోసగించడం జరిగింది. 31 వేల కోట్ల గాను కేవలం 17 వేల కోట్లు మాఫీ చేసి చేతులు దులుపుకొని మొత్తం మాఫీ చేసామని సంకల గుద్దుకోవడం జరుగుతుంది దీనిని కేసీఆర్ ,కేటీఆర్ , హరీష్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల నియోజకవర్గ కేంద్రాలలో రైతు పక్షాన ఎటువంటి షరతులు లేకుండా వెంటనే ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని వైరా పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వైరా తాసిల్దారి కార్యాలయంలో రైతుల పక్షాన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దిశా జిల్లా కమిటీ నాయకులు కట్టా కృష్ణార్జునరావ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లపాటి సీతారాములు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల మహమ్మద్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, పట్టణ నాయకులు మాదినేని ప్రసాద్ ,ఎద్దునూరి శ్రీనివాసరావు, మోటపోతులు సురేష్, గోపాలరావు, తాటిపూడి మాజీ సర్పంచ్ భద్రయ్య,వేముల రవి, వెంకటేశ్వర్లు ,ఊరుకొండ బోసు, నాగేశ్వరరావు, వెంకన్న, రవి, సంజీవరావు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పలు వ్యాధులపై తల్లాడ ఆసుపత్రిలో నేడు ఉచిత వైద్య శిబిరం..

### తల్లాడ హెూమియో వైద్యాధికారి నీలిమ..

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 22 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల పి హెచ్ సి పరిధిలోనే ఆశాలకు ఏఎన్ఎం లకు ఈనెల 23వ తేదీన మన తల్లాడ మండల పి హెచ్ సిగవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణంలో ఉదయం.9: 30 నుంచి వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించ తలపెట్టినట్లు హెూమియో వైద్య అధికారిని నీలిమ తెలిపారు. ఇట్టి వైద్య శిబిరం నందు ప్రభుత్వ హెూమియో వైద్యాధికారిచే వృద్ధులకు ఉచితముగా షుగర్, బిపి వైద్య పరీక్షలు నిర్వహించి హెూమియో మందులు అందజేయబడును కావున సంబంధిత ఆశాలు ఏఎన్ఎంలు తమ తమ గ్రామాలలోని ప్రజలకు, తల్లడ గ్రామ ప్రజలకు ఇట్టి విషయమును తెలియజేసి వైద్య శిబిరం విజయవంతం చేయగలరు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులైన గ్యాస్ సమస్యలు , జ్వరం తరువాతా వచ్చే నొప్పులు , మోకాళ్ళ నొప్పులు, సైనస్సైటిస్, చర్మ సంబంధ వ్యాధులు , మొలలు , అస్తమ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితముగా హెూమియో మందులు అందజేయబడును. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమె కోరారు.

# భారత్‌-పోలండ్‌ మధ్య సామాజిక భద్రతా ఒప్పందం: మోదీ



వార్సా: భారత్‌, పోలండ్‌ మధ్య సామాజిక భద్రతా ఒప్పందం కుదిరినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ప్రకటించారు. నూతన సాంకేతికతలు, స్వచ్ఛ ఇంధనం వంటి రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతమవుతోందని తెలిపారు.మోదీ బుధవారం పోలండ్‌కు చేరుకున్నారు. తొలుత అక్కడి ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. భారత ప్రధానుల్లో ఎవరూ గత 45 ఏళ్లలో పోలండ్‌కు వెళ్లలేదు. చివరిసారిగా 1979లో నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్‌ పోలండ్‌ను సందర్శించారు.ఈ ఏడాది తొలిసారిగా పోలండ్‌ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌నకు ఆతిథ్యం ఇవ్వబోతోంది. ఈ నేపథ్యంలో భారత్‌, పోలండ్‌ మధ్య అనుబంధానికి ఈ ఆట మూలంగా ఉద్భవించిందని మోదీ గుర్తుచేశారు. భారత్‌ నుంచే కబడ్డీ పోలండ్‌కు చేరుకుందని తెలిపారు. దాన్ని ఆ దేశం మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలండ్‌ కబడ్డీ జట్టుకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ దేశ ప్రధాని డొనాల్డ్‌ టస్క్‌, అధ్యక్షుడు ఆంద్రెజ్‌ డుడాతో భేటీ కానున్నట్లు వెల్లడించారు. ఉభయ దేశాల మధ్య అనేక సారూప్యతలు ఉన్నాయన్నారు. అందులో ప్రజాస్వామ్య విలువలు ఒకటని తెలిపారు. భారత్‌లో ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను గుర్తుచేశారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని భారత్‌ లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఆర్థికంగా గత పదేళ్లలో భారత్‌ సాధించిన విజయాలను వివరించారు. అలాగే రాబోయే రోజుల్లో సాధించాల్సిన అనేక అంశాలను ప్రవాసభారతీయుల ముందు ప్రస్తావించారు. డిజిటల్‌ ఇండియా, సమ్మిళిత ఆర్థిక వృద్ధిలో సాధించిన పురోగతిని వివరించారు.బుధవారం పోలండ్‌ రాజధాని వార్సాకు చేరుకున్న మోదీ శుక్రవారం అక్కడినుంచి ఉక్రెయిన్‌ రాజధాని కీవ్‌కు రైల్లో వెళ్తారు. 1991లో సోవియెట్‌ యూనియన్‌ నుంచి విడిపోయి పూర్తిస్థాయి దేశంగా ఉక్రెయిన్‌ ఆవిర్భవించాక భారత ప్రధాని అక్కడకు వెళ్లడం ఇదే తొలిసారి. ఉక్రెయిన్‌కు స్నేహితుడిగా, భాగస్వామిగా ఆ ప్రాంతంలో సత్వరం శాంతి, సుస్థిరతలు నెలకొనాలని భారత్‌ ఆకాంక్షిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌ ఘర్షణకు శాంతియుత పరిష్కారం లభించడానికి ఆ దేశాధ్యక్షుడు వొలొదిమిర్‌ జెలెన్‌స్కీతో వివిధ దృక్కోణాలను పంచుకోనున్నట్లు వెల్లడించారు.

# షేక్‌ హసీనాకు షాక్‌.. మాజీ ప్రధాని దౌత్య పాస్‌పోర్టు రద్దు



ఢాకా: మాజీ ప్రధాని షేక్‌ హసీనాకు బంగ్లాదేశ్‌ ప్రభుత్వం షాక్‌ ఇచ్చింది. ఆమె దౌత్య పాస్‌పోర్టును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన ఈ దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది.రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్‌హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఆగస్టు 5 నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుత ున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రా ంగానికి యూనస్‌ సారథిగా నియమితుల య్యారు. ఈ ప్రభుత్వమే పాస్‌పోర్టులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ఆమెకు దౌత్యపరంగా ఉన్న అన్ని వెసులుబాట్లు లేకుండాపోతాయి. ఆ పాస్‌పోర్టు వల్లే ఆమె బంగ్లాదేశ్‌ నుంచి భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలాఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్‌ నేషనలిస్ట్‌ పార్టీ (బీఎన్‌పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. బంగ్లాలో చోటుచేసుకున్న హింసాకాండకు సంబంధించి హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో విచారణ జరిపేందుకు హసీనాను తమ దేశానికి అప్పగించాలని తాజాగా బీఎన్‌పీ సెక్రటరీ జనరల్‌ మీర్జా ఫఖ్రుల్‌ ఇస్లామ్‌ ఆలంగిర్‌ డిమాండు చేశారు.“మన పొరుగుదేశం ఆమెకు ఆశ్రయం కల్పించడం విచారకరం. అక్కడినుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునే ందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను మీరు (భారత్‌ను ఉద్దేశిస్తూ) న్యాయబద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించాలి. పలు అభియోగాల్లో ఆమెను విచారించాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి” అని ఆలంగిర్‌ పేర్కొన్నారు. రిజర్వేషన్‌ వ్యతిరేక నిరసనల్లో వందలమంది ప్రాణాలు కోల్పోయారు. ఆ మరణాలకు హసీనా, ఆమె అనుచరులపై 30కి పైగా కేసులు నమోదు అయ్యాయి.

# కెనడాలో కీలక రైల్‌ నెట్‌వర్క్‌ల బంద్‌.. ఉత్తర అమెరికాపై తీవ్ర ప్రభావం




కెనడాలోని రెండు కీలక రైల్‌ నెట్‌వర్క్‌ల కార్యకలాపాలు నిలిచిపోయాయి. దీంతో ఉత్తర అమెరికా ఆర్థికవ్యవస్థ పై ప్రతికూల ప్రభావం పడనుంది.కెనడా నేషనల్‌, ది కెనడా పసిఫిక్‌ కన్సాస్‌ సిటీ సదరన్‌ సంస్థలకు చెందిన 9,000 మంది ఉద్యోగులు నేడు సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి నెలకొంది. అమెరికా-కెనడా మధ్య రైల్‌ మార్గంలో ఎగుమతి అయ్యే సరకుల్లో మూడోవంతు ఈ సంస్థలే తరలిస్తాయి. ఫలితంగా అమెరికాలోని వ్యవసాయ, ఆటోమొబైల్‌, గృహనిర్మాణ, ఇంధన పరిశ్రమలకు అవసరమైన ముడిసరకు సరఫరా చేయడంలో తీవ్ర అవరోధాలు ఏర్పడనున్నాయి.

అమెరికా-కెనడా పరస్పరం ఒకదానిపై మరొకటి ఆధారపడటంతో ఈ సమ్మె ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇంజిన్లు, ట్రాన్స్‌మిషన్లు, ఇతర పరికరాల సరఫరా తగ్గితే అమెరికాలోని ఆటోమొబైల్‌ పరిశ్రమలు కూడా తాత్కాలికంగా మూతపడే అవకాశం ఉంది. ముఖ్య ంగా అమెరికా రైతులు ఎరువుల కొరతను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక కెనడా సరిహద్దుల్లో నిర్వహించే వాటర్‌ ట్రీట్‌మెంట్‌ ప్లాంట్లకు క్లోరిన్‌ సరఫరా కూడా నిలిచిపోనుంది. రోడ్డు మార్గంలో ఈ సరకును రవాణ చేయడానికి తగినన్ని ట్రక్కులు అందుబాటులో లేవు.అండర్సన్‌ ఎకనామిక్‌ గ్రూప్‌ అంచనాల ప్రకారం మూడు రోజుల్లో 300 మిలియన్‌ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అంచనా వేసింది.

అదే వారంపాటు ఈ ఆందోళన కొనసాగితే బిలియన్‌ డాలర్ల ఆర్థికనష్టం వాటిల్లనుంది. ఈ సంస్థలు సమ్మెలోకి వెళ్లనున్న నేపథ్యంలో గత వారం నుంచే ప్రమాదకరమైన కెమికల్స్‌ సరఫరా ఆర్డర్లను తీసుకోవడం మానేసినట్లు తెలుస్తోంది.కెనడా నేషనల్‌(సీఎన్‌), ది కెనడా పసిఫిక్‌ కన్సాస్‌ సిటీ సదరన్‌ (సీపీకేసీ) సంస్థలు ఏకకాలంలో సమ్మెకు దిగడం ఇదే తొలిసారి. 2022లో సీపీకేసీ సంస్థ 60 గంటలు మూతపడింది. ఇక 2019లో సీఎన్‌ సంస్థ దాదాపు తొమ్మిది రోజులపాటు సమ్మె కారణంగా పని చేయలేదు. ఈ సమ్మెను ఆపేందుకు ఇప్పటికే కెనడా కార్మిక శాఖ మంత్రి, ఆ సంఘాలు, సంస్థల యాజమాన్యాలతో చర్చలు జరుపుతున్నారు.

## షేక్‌ చేస్తున్న 'హైడ్రా'.. మీ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయా? ఇలా తెలుసుకోండి..




హైదరాబాద్‌: (అక్షరంన్యూస్‌)

హైదరాబాద్‌ని 'హైడ్రా' షేక్‌ చేస్తోంది. ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. నాళాలు, చెరువులను మింగేస్తూ చేసిన అక్రమ కట్టడాలను కూల్చేస్తూ దడ పుట్టిస్తోంది.అయితే చాలా మంది తమ ఆస్తులు ఎక్కడ కోల్పోతామన్న ఆందోళనలో ఉన్నారు. హైడ్రా చర్యలు తీసుకునే పరిధి ఏంటి? అని చాలా మంది వెతుకుతున్నారు. మన ఆస్తులు సేఫ్‌ గా ఉండాలంటే ఏం చేయాలని అని ఇంటర్‌ నెట్‌ లో సెర్చింగ్‌ చేస్తున్నారు? హైడ్రా ఎఫెక్ట్‌ తమ ఆస్తులపై ఉందా? అనుకొని ఏం చేయాలో తెలీక మదనపడుతున్నారు. అలాంటి వారి కోసమే ఈ కథనం ఇస్తున్నాం. చదవేయండి..హైడ్రా అంటే..తెలంగాణలో కొత్త ఏర్పాటైన కాంగ్రెస్‌ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా.. ఆక్రమణల తొలగింపే ధ్యేయంగా సీఎం రేవంత్‌ రెడ్డి హైదరాబాద్‌ డిజాస్టర్‌ మేనేజ్‌ మెంట్‌ అండ్‌ అసెట్‌ ప్రొటెక్షన్‌ ఏజెన్సీ(హైడ్రా)ని తీసుకొచ్చారు. జీహెచ్‌ఎంసీతో పాటు హైదరాబాద్‌ శివార్లలో మునిసిపాలిటీలు, గ్రామాల్లో ఈ ఆపరేషన్‌ హైడ్రాను చేపట్టారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే ఉన్న నిర్మాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు. ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటున్నారు.దడ పుట్టిస్తున్న హైడ్రా..ఆపరేషన్‌ హైడ్రా ప్రారంభమైన దగ్గర నుంచి ఆక్రమణదారుల గుండెల్లో దడ మొదలైంది. ఆయా ప్రాంతాల్లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై కొరఢా ఝుళిపిస్తుండటతో సర్వత్రా టెన్షన్‌ మొదలైంది. పలువురు రాజకీయ నాయకులకు సంబంధించిన కట్టడాలపై కూడా బుల్డోజర్లు వెళ్లడంతో సామాన్యుల్లోనూ ఆందోళన రేకెత్తింది. అన్ని పక్కాగా ఉంటే ఓకే కానీ. తెలిసో, తెలియకో ప్రభుత్వం భూముల్లో కట్టడాలు నిర్మిస్తే మాత్రం ఇబ్బందులు తప్పవన్న సంకేతం అందిరికీ వెళ్లింది.'రియల్‌' దందాతో టెన్షన్‌..'రియల్‌' దందా హైదరాబాద్‌ శివార్లో జోరుగా సాగింది. కొందరు రియల్‌ ఎస్టేట్‌ వ్యాపారులు ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ బోర్డులు పెట్టేసి.. వెంచర్లు వేసేసి, నకిలీ పత్రాలతో విక్రయాలు చేసేసి సొమ్ము చేసుకున్నారు. అలాంటి చోట్ల స్థలాలు కొన్న పలువురు సామాన్యలు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. తమ భూములు సురక్షితమైనా.. తమ పైనా హైడ్రా ఎఫెక్ట్‌ పడుతుందా? అని భయపడుతున్నారు.ఇలా చెక్‌ చేసుకోండి..మీరు కూడా ఇలానే టెన్షన్‌ పడుతుంటే.. ఇక ఆ టెన్షన్‌ ని పక్కన పెట్టండి. ఈ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయా లేవా అనేది సులువుగా తెలుసుకోవచ్చు. అందుకోసం మీరు ఈ వెబ్‌ సైట్‌ ద్వారా తెలుసుకోవచ్చు. మీ ఆస్తులు ఎఫ్టీఎల్‌(ఫుల్‌ ట్యాంక్‌ లెవెల్‌) పరిధిలో ఉన్నాయా లేవా అనేది ఈ లింక్‌ క్లిక్‌ చేయడం ద్వారా తెలుసుకోవచ్చు. ఇక్కడ లేక్స్‌ అనే పేజీ ఓపెన్‌ అవుతుంది. జిల్లా, మండలం/సర్కిల్‌, గ్రామాన్ని సెలెక్ట్‌ చేసుకుంటే వాటి పరిధిలోని సరస్సులు, చెరువులకు సంబంధించిన వివరాలు కనిపిస్తాయి. దీంతో మన స్థలాలు ఎక్కడున్నాయనేది సులభంగా తెలుస్తుంది. తద్వారా మన ఆస్తులపై హైడ్రా ఎఫెక్ట్‌ పడుతుందా లేదా అనేది కూడా తెలుస్తుంది.ం

## తగిన సాక్ష్యాలు సమర్పిస్తే.. జకీర్‌ నాయక్‌ను భారత్‌కు అప్పగిస్తాం



దిల్లీ: పరారీలో ఉన్న వివాదాస్పద మత బోధకుడు జకీర్‌ నాయక్‌ అప్పగింతపై మలేసియా నుంచి సానుకూల సంకేతాలు వెలువడ్డాయి.తగిన ఆధారాలు సమర్పిస్తే భారత్‌ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటామని ఆ దేశ ప్రధాన మంత్రి అన్వర్‌ ఇబ్రహీం వెల్లడించారు. భారత్‌-మలేసియా ద్వైపాక్షిక సంబంధాల ఉన్నతీకరణకు ఈ ఒక్క అంశం అవరోధం కారాదని అభిప్రాయపడ్డారు. మంగళవారం ప్రధాని మోదీ సహా భారత బృందంతో జరిగిన చర్చల్లో జకీర్‌ నాయక్‌ అంశం ప్రస్తావనకు రాలేదని తెలిపారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని మోదీ ఇతర వేదికలపై ఈ అంశాన్ని లేవనెత్తిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు.“ఒక వ్యక్తి లేదా సమూహం గురించే కాకుండా తీవ్రవాదానికి సంబంధించిన ఎలాంటి అంశాన్నైనా మేం చాలా తీవ్రంగా పరిగణిస్తాం. ఆధారాలు సమర్పిస్తే తగిన చర్యలు తీసుకుంటాం” అని ఇబ్రహీం అన్నారు. ‘ఉగ్రవాదాన్ని ఉపేక్షించం. కఠినంగా వ్యవహరిస్తాం.ఉగ్రవాదాన్ని అణచివేయటంతో పాటు పలు అంశాల్లో భారత్‌తో కలిసి పనిచేస్తున్నాం. మరింత సహకారం, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతాన్ని ఈ ఒక్క కేసు (జకీర్‌ నాయక్‌ అంశం) నిరోధించాలని అనుకోను” అని ఇబ్రహీం వ్యాఖ్యానించారు. మూడు రోజుల పర్యటన కోసం అన్వర్‌ ఇబ్రహీం సోమవారం దిల్లీ వచ్చారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులతో పాటు పలు రంగాల్లో సహకార విస్తృతికి ప్రధాని మోదీతో చర్చలు జరిపారు. భారత్‌ నుంచి మలేసియాకు కార్మికులు, నిపుణులను అక్రమ మార్గాల్లో తీసుకెళ్తున్న ఘటనలు పెరుగుతున్నందున, వాటిని నివారించడానికి క్రమబద్ధంగా నియామకాలు జరపాలని రెండు దేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇరు పక్షాల మధ్య మొత్తం ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి. డిజిటలైజేషన్‌, రక్షణ రంగం, సెమీకండక్టర్స్‌, కృత్రిమ మేధస్సు వంటి రంగాలలో సహకారాన్ని పెంపొందించడంపై చర్చల్లో ఎక్కువగా దృష్టి సారించారు.

# ఫాక్స్‌కాన్‌కు యాపిల్ ఎయిర్‌పాడ్ల కాంట్రాక్ట్.. తెలంగాణలోనే తయారీ?




దిల్లీ: యాపిల్ ఎయిర్‌పాడ్ల తయారీ కాంట్రాక్టును ఫాక్స్‌కాన్ దక్కించుకున్నట్లు సమాచారం. ఐఫోన్లు సహా మరికొన్ని సెమీకండక్టర్లను మాత్రమే ఇప్పటి వరకు అందిస్తున్న ఈ సంస్థ ఇకపై ఎయిర్‌పాడ్లు కూడా తయారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యహారంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు ప్రముఖ వార్తాసంస్థ రాయిటార్స్ పేర్కొంది. ప్రస్తుతం ఎయిర్‌పాడ్లను చైనాకు చెందిన కంపెనీలు యాపిల్‌కు సరఫరా చేస్తున్నాయి. అయితే, చైనా నుంచి తయారీని ఇతర దేశాలకూ విస్తరించాలనే ప్రణాళికలో భాగంగానే తాజాగా ఫాక్స్‌కాన్‌కు ఈ ఒప్పందాన్ని కట్టబెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు భారత్‌లో తమ కార్యకలాపాలను విస్తరించనున్నట్లు ఫాక్స్‌కాన్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. సంస్థ సీఈఓ యాంగ్ లియూ ఇటీవల భారత్‌లో పర్యటించి ఆ విషయాన్ని ధ్రువీకరించారు. పర్యటనలో భాగంగా తెలంగాణనూ సందర్శించిన ఆయన ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తాజా ఎయిర్‌పాడ్ల తయారీ కేంద్రాన్ని తెలంగాణలోనే ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకోసం 200 మిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు పెట్టొచ్చని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ రాయిటార్స్ పేర్కొంది. దీనిపై ఫాక్స్‌కాన్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అనుబంధ సంస్థ 'ఫాక్స్‌కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ' ద్వారా ఫాక్స్‌కాన్ తెలంగాణలో ప్లాంట్ నెలకొల్పే అవకాశం ఉందని కంపెనీలోని ఓ ఉన్నతాధికారి తెలిపినట్లు రాయిటార్స్ పేర్కొంది. ఈ ఏడాది ద్వితీయార్ధంలోనే నిర్మాణ పనులు ప్రారంభం కావొచ్చని తెలుస్తోంది. 2024 ఆఖరు కల్లా తయారీ ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. యాపిల్ సూచన మేరకే ఫాక్స్‌కాన్ భారత్‌లో ఎయిర్‌పాడ్లను తయారు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా పూర్తి వివరాలు కంపెనీ నుంచి రావాల్సి ఉంది. తెలంగాణలో తయారీ కేంద్రం ఏర్పాటుకు తాము కట్టుబడి ఉన్నట్లు ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. ఈ నెల రెండో తేదీన సమావేశంలో చెప్పినట్లుగా.. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో తయారీకేంద్రం ఏర్పాటుకు ఫాక్స్ కాన్ కట్టుబడి ఉందని లేఖలో స్పష్టం చేశారు. కొంగరకలాన్ పార్కులో కార్యకలాపాలు త్వరగా ప్రారంభించేలా తమ బృందానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం కావాలని కోరారు.

# 5 రోజుల వరుస నష్టాలకు బ్రేక్.. స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్న మార్కెట్లు!




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఐదు రోజుల వరుస నష్టాల నుంచి గురువారం విరామం తీసుకున్నాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా తీవ్ర ఒడుదొడుకుల మధ్య చలించాయి. చివరకు స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం సూచీలు నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించాయి. అయితే, సెంట్రల్ బ్యాంక్ నుంచి 54 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకోనున్నట్లు క్రెడిట్ సూయిజ్ ప్రకటించడంతో మార్కెట్లకు కాస్త ఉపశమనం లభించింది. ఐరోపా మార్కెట్లలో నిన్న భారీగా పతనమైన ఈ కంపెనీ షేరు ప్రస్తుతం 20 శాతం మేర పుంజుకోవడం సానుకూలాంశం. ఇదే కారణంతో ఐరోపా మార్కెట్లు, యూఎస్ ఫ్యూచర్స్ ప్రస్తుతం లాభాల్లో ట్రేడవుతున్నాయి. కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు కూడా సూచీలకు కొంత మద్దతుగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 57,510.80 దగ్గర నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 57,887.46- 57,158.69 మధ్య కదలాడింది. చివరకు 78.94 పాయింట్ల లాభంతో 57,634.84 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 16,994.65 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 17,062.45-16,850.15 మధ్య ట్రేడైంది. చివరకు 13.45 పాయింట్లు లాభపడి 16,985.60 దగ్గర ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 14 పైసలు పతనమై 82.74 దగ్గర నిలిచింది. సెన్సెక్స్ 30 సూచీలో నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, హెచ్‌యూఎల్, టైటన్, సన్‌ఫార్మా, ఎస్‌బీఐ, పవర్‌గ్రిడ్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. టాటా స్టీల్, ఇండస్ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, రిలయన్స్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి.

**మార్కెట్‌లోని ఇతర విషయాలు..**

క్వాంట్ సిస్టమ్స్ కొనుగోలును సొనాటా సాఫ్ట్‌వేర్ పూర్తి చేసింది. సొనాటా సాఫ్ట్‌వేర్ షేరు ఈరోజు 2.41 శాతం నష్టపోయి రూ.806.85 వద్ద ముగిసింది. ఏషియన్ పెయింట్స్ షేరు ఈరోజు 2.45 శాతం పెరిగి రూ.2,896.55 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ షేరు 4.40 శాతం పెరగడం గమనార్హం. భవిష్యత్తు వృద్ధిపై బలమైన అంచనాల నేపథ్యంలో ఈ షేరు పెరుగుతోంది.

దివాలా ప్రక్రియ పరిష్కారంలో భాగంగా రూ.8.67 కోట్లు ఇండస్ఇండ్ బ్యాంక్‌కు చెల్లించేందుకు జీఎంటర్‌టైన్‌మెంట్ అంగీకరించింది. దీంతో జీ షేరు ఈరోజు 10 శాతం పెరిగి రూ.207.95 వద్ద స్థిరపడింది. ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఏఎంసీ ఒక్కో షేరుపై రూ.5 డివిడెండ్‌ను ప్రకటించింది. కంపెనీ షేరు ఈరోజు 0.15 శాతం నష్టపోయి రూ.355.60 దగ్గర ముగిసింది. సుమితోమో వైరింగ్ సిస్టమ్స్ బ్లాక్ డీల్ ద్వారా 230 మిలియన్ షేర్లను విక్రయించనున్న నేపథ్యంలో సంవర్ధన మదర్‌సన్ షేరు ఈరోజు 10.55 శాతం నష్టపోయి రూ.68.70 వద్ద స్థిరపడింది. డీఎల్‌ఎఫ్ షేరు ఈరోజు 4.50 శాతం పెరిగి రూ.361 వద్ద ముగిసింది. 1,137 ఫ్లాట్లను కంపెనీ మూడు రోజుల్లో విక్రయించి రూ.8,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

# 1,137 ఫ్లాట్లు.. మూడు రోజులు.. రూ.8,000 కోట్లు!




దిల్లీ: గురుగ్రామ్‌లోని తమ హౌసింగ్ ప్రాజెక్టులో 1,137 విలాసవంతమైన ఫ్లాట్లను విక్రయించినట్లు ప్రముఖ స్థిరాస్తి సంస్థ  లిమిటెడ్ గురువారం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ ధర రూ.ఏడు కోట్ల పైనే ఉంటుందని పేర్కొంది. ఆ లెక్కన రూ.8,000 కోట్ల ఆదాయం లభించినట్లు వెల్లడించింది. కేవలం మూడు రోజుల్లోనే విక్రయాలు పూర్తయినట్లు తెలిపింది. ప్రధాన నగరాల్లో ప్రీమియం ఫ్లాట్లకు ఉన్న గిరాకీకి ఇది నిదర్శనమని పేర్కొంది. "గురుగ్రామ్‌లోని సెక్టార్ 63, గోల్ఫ్ కోర్స్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ప్రాంతంలో 'ది ఆర్బర్' పేరుతో ఈ హౌసింగ్ ప్రాజెక్టును 25 ఎకరాల్లో అభివృద్ధి చేశాం. ఈ ప్రాజెక్ట్‌లో మొత్తం ఐదు టవర్లు ఉంటాయి. ఒక్కో దాంట్లో 38 - 39 అంతస్తులుంటాయి. ఒక్కో ఫ్లాట్‌లో 4 బెడ్ రూమ్‌లు ఉండనున్నాయి" అని డీఎల్‌ఎఫ్ తెలిపింది. అయితే విక్రయాలను అధికారికంగా ప్రారంభించడానికి ముందు నిర్వహించిన 'ప్రీ-ఫార్మల్ లాంఛ్'లోనే ఈ ఫ్లాట్లన్నీ అమ్ముడైనట్లు తెలిపింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా భారత్‌లో డీఎల్‌ఎఫ్ అతిపెద్ద స్థిరాస్తి సంస్థ. ఏప్రిల్- డిసెంబర్ మధ్య కంపెనీ సేల్స్ బుకింగ్‌లు 45 శాతం వృద్ధితో రూ.6,599 కోట్లకు చేరాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో ఆ విలువ రూ.4,544 కోట్లుగా ఉంది. ఈ ఏడాది దిల్లీ, గురుగ్రామ్, పంచకుల, చెన్నైలో రెసిడెన్షియల్ ప్రాజెక్టులు ప్రారంభించింది. ఈ కంపెనీ ఇప్పటి వరకు 330 మిలియన్ చదరపు అడుగుల్లో 153 ప్రాజెక్టులు అభివృద్ధి చేసింది. రూ.7,500 కోట్ల ఆదాయ అంచనాలతో త్వరలోనే ది ఆర్బర్ ప్రాజెక్టు విక్రయాలు ప్రారంభిస్తామని జనవరిలోనే కంపెనీ ప్రకటించింది.



# ఈ నూనెతో జుట్టు

సీజనల్ మార్పులు, వాతావరణ కాలుష్యం, తీసుకునే ఆహారం, తెలియకుండానే చేసే కొన్ని పొరపాట్ల కారణంగా జుట్టు రాలిపోవడం, పొడిబారిపోవడం, నెరిసిపోవడం, చుండ్రు..ఇలా ఒకటా రెండా ఎన్నెన్నో సమస్యలు తలెత్తుతున్నాయి. ఫలితంగా ఎంతో అపురూపంగా చూసుకునే మన జుట్టు ఆరోగ్యం, అందం దెబ్బతింటోంది. ఈ క్రమంలో కొంతమంది బయటి ఉత్పత్తుల కంటే ఇంట్లో తయారుచేసుకొని ఉపయోగించే సహజ చిట్కాలకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఉల్లిపాయ నూనె కూడా ఇదే కోవలోకి వస్తుందని సూచిస్తున్నారు సౌందర్య నిపుణులు. జుట్టుకు ఎన్నో ప్రయోజనాలను అందించే ఈ నూనెను తయారుచేసుకోవడం కూడా ఎంతో సులువు.

**కుదుళ్లు దృఢంగా.. జుట్టు ఒత్తుగా..!**

ఉల్లిపాయ నూనెను కుదుళ్లపై వేసి మునివేళ్లతో గుండ్రంగా తిప్పుతూ మర్దన చేసుకోవాలి. తద్వారా కుదుళ్లలో రక్తప్రసరణ మెరుగవుతుంది.. నూనెలోని పోషకాలూ చర్మంలోకి ఇంకుతాయి. ఫలితంగా కుదుళ్లు దృఢమై జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది. దీనికంతటికీ కారణం ఉల్లిపాయలో అధికంగా ఉండే సల్ఫరే. ఇది జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. కుదుళ్లు పొడిబారిపోవడం, అక్కడి చర్మం ప్యాచుల్లాగా రాలిపోవడం, చుండ్రు.. వంటి సమస్యల నుంచి విముక్తి పొందాలంటే ఉల్లిపాయ నూనె ఉపయోగించాల్సిందే! ఈ నూనెలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఇలాంటి కుదుళ్ల సమస్యల్ని తగ్గించి జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం ఇప్పుడు చాలామందిలో కామనైపోయింది. అయితే ఉల్లిపాయ నూనె వాడితే ఈ సమస్య తగ్గుతుందంటున్నారు నిపుణులు. ఈ నూనెలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఈ సమస్యను తరిమికొట్టడానికి ఉపయోగపడతాయి. ఉల్లిపాయ నూనె క్యారియర్ ఆయిల్ లాగా ఉపయోగపడుతుంది. అంటే ఏదైనా అత్యవసర నూనె వాడాలనుకున్నప్పుడు దాన్ని ఈ నూనెలో చేర్చుకొని ఉపయోగిస్తే.. రెండు నూనెల్లో ఉన్న సుగుణాలు కుదుళ్లకు, జుట్టుకు సంపూర్ణంగా అందుతాయి. ఉల్లిపాయ నూనె జుట్టుకు కండిషనర్‌లా కూడా ఉపయోగపడుతుంది. రోజూ ఈ నూనెతో మర్దన చేసుకుంటే కేశాలు పొడిబారిపోవడం, నిర్జీవమైపోవడం, గడ్డిలా మారిపోవడం.. వంటి సమస్యలకు చెక్ పెట్టచ్చు. పేల సమస్య ఉన్న వారికీ ఈ నూనె మేలు చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు. అలాగే కుదుళ్లలో వచ్చే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లనూ ఈ నూనెతో తగ్గించుకోవచ్చట! ఉదయాన్నే తలస్నానం చేయాలనుకున్న వారు రాత్రి పడుకునే ముందు ఈ నూనెను కుదుళ్లు, జుట్టుకు పట్టించి.. రాత్రంతా అలాగే ఉంచుకోవాలి. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. దీని వాసన పడని వాళ్లు తలస్నానానికి ముందే దీన్ని ఉపయోగించడం మంచిది.

## ఇలా తయారుచేసుకోవచ్చు!

**కావాల్సినవి-** ఎర్ర ఉల్లిపాయలు - 2 (మీడియం సైజువి), కొబ్బరి నూనె - కప్పు, నువ్వుల నూనె - కప్పు

**తయారీ-** ముందుగా ఉల్లిపాయలపై పొట్టు తొలగించి పెద్ద పెద్ద ముక్కలు చేసుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లో వేసి పేస్ట్‌లా మిక్సీ పట్టుకోవాలి. ఈ క్రమంలో కావాలంటే కొద్దిగా కొబ్బరి నూనెను వేసుకోవచ్చు. ఇప్పుడు స్టౌ మీద ప్యాన్ పెట్టి.. అందులో ఈ ఉల్లిపాయ పేస్ట్, మిగతా కొబ్బరి నూనె, నువ్వుల నూనె వేసి బాగా కలుపుకోవాలి. పెద్ద మంట పైన పెట్టి ఒక పొంగు వచ్చాక.. సిమ్ చేసి ఓ అరగంట పాటు మరిగించుకోవాలి. తద్వారా ఉల్లిపాయలోని సుగుణాలన్నీ నూనెలోకి చేరతాయి.

ఆ తర్వాత స్టౌ కట్టేసి నూనె చల్లబడే దాకా పక్కన పెట్టేయాలి. ఆపై ఒక శుభ్రమైన క్లాత్ సహాయంతో ఈ నూనెను వడకట్టుకోవాలి. దీన్ని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకుంటే ఆరు నెలల పాటు ఉపయోగించుకోవచ్చు.





# ఆఫీసులో వివాదాలకు..

ఆఫీసన్నాక భిన్న మనస్తత్వాలు, వ్యక్తిత్వాలు ఉన్నవారితో కలిసి పని చేయాల్సి ఉంటుంది. మాట పట్టింపులు, చిన్న తగాదాలు సాధారణమే!కొందరి తీరు వల్ల పనిపైనా ప్రభావం పడుతుంది. అలాంటి వారితో సాగాలంటే.. ఇంట్లో చిన్న చిన్న తగాదాలు సాధారణమే కదా! అప్పుడేం చేస్తాం.. వీలైతే సర్దుకుపోతాం లేదంటే అలక చూపిస్తాం. ఆఫీసులో అలకంటే కష్టమే! దూరంగా ఉండటమూ సాధ్యం కాదు. కాబట్టి, సమస్య ఎంత పెద్దదో ఆలోచించుకోండి. వ్యక్తిగతం కాదనిపిస్తే అంతటితో వదిలేయడమే మేలు. వాదనకు దారితీసిన అంశంపై మళ్లీ మాట్లాడుకోకపోతే ఇంకా మంచిది. 'మాకు క్షణం పడదు' కొందరి విషయంలో ఇలా చెబుతుంటాం. మీతో వారి ప్రవర్తన, పనితీరు.. ఇలా ఏం నచ్చట్లేదో ప్రశ్నించుకోండి. పని మెరుగుదలకు ఆవిడ చేసే ప్రయత్నం ఇబ్బంది పెడుతోంటే.. కోపం పెంచుకోవాల్సిన పనీలేదు. కావాలని వంకలు పెట్టడం, ఇబ్బందికరంగా ప్రవరిస్తోంటే చర్యలు తీసుకోవచ్చు. మనకు పిల్లలు, ఇంటి బాధ్యతలుంటాయి. అవి ఇతరులకీ అర్థమవ్వాలనేం లేదు. దీంతో ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండాలని ఆశిస్తుంటారు. లేకపోతే విభేదాలు. వాళ్లే అర్థం చేసుకోవాలి అనుకున్నంత కాలం పరిస్థితిలో మార్పుండదు. కాబట్టి నోరు తెరవండి. ఎంతసేపు మన కోణంలోనే ఆలోచిస్తేనే తేడాలొచ్చేది. అవతలి వాళ్ల గురించీ ఆలోచించాలి. అందరినీ కలుపుకొంటూ వెళ్లాలి. నేను సాయపడను కానీ అందరూ నాకు సహకరించాలన్న తత్వం పనిలోనే కాదు.. పక్కవారితో బంధం ఏర్పరచడంలోనూ చేటే చేస్తుంది. చివరగా.. అన్నింటికీ ఫిర్యాదు చేయడం మంచిది కాదు. నిజమే.. కానీ అవతలి వాళ్లు మిమ్మల్ని టార్గెట్ చేస్తున్నా.. అధికార బలంతో ఇబ్బంది పెడుతున్నా.. అదనపు భారం వేస్తున్నా పై అధికారి లేదా హెచ్‌ఆర్‌కి ఫిర్యాదు చేయండి. అప్పుడు సర్దుకుపోవద్దు.

# వివాహానికి ఆర్థిక సాయం చేసిన మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 22/ అక్షరం న్యూస్ : వట్టినాగులపల్లిలో ప్రజలకు అండగా ఉంటానని వట్టి నాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్ అన్నారు. బుసత్తి అమ్ములు కూతురు వివాహానికి పుస్తె మెట్టలను రూ.11 వేల ఆర్థిక సహాయాన్ని స్వరూప నాగేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా స్వరూప నాగేష్ యాదవ్ మాట్లాడుతూ.. స్థానికంగా పేద ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. వారి సంతోషంలోనే తమ సంతోషాన్ని వెతుక్కుంటున్నామని తెలిపారు. ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం తమకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని వివరించారు.

# ఏఎంసీ చైర్మన్‌గా అవకాశం కల్పించండి

**-గత రెండు దశాబ్దాలుగా పార్టీలో అంకిత భావంతో పనిచేస్తున్నాను**
**:సీనియర్ నాయకుడు పందిర్ల లింగం గౌడ్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్ ఆగస్టు :22 :** గత రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ కోసం అంకితభావంతో కష్టపడి పనిచేస్తున్న తనకు బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ పందిర్ల లింగం గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాట్లాడుతూ బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ రిజర్వేషన్ కేటాయించడంతో చైర్మన్ గా తను అన్ని విధాల అర్హుడునని గుర్తు చేశారు . ఏఎంసీ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించాలని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లను ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కోరారు. ఈ పదవి తనకు కేటాయిస్తే పార్టీని మరింత బలోపేతం చేసి రైతులందరికీ తనవంతు శాయశక్తుల కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పందిర్ల లింగం గౌడ్ స్పష్టం చేశారు. సమావేశంలో సీనియర్ నాయకులు బుచ్చిలింగం సంతోష్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, బి పేట రాజ్ కుమార్, గుండాడి శ్రీనివాస్ రెడ్డి, గోలిపెల్లి ప్రతాపరెడ్డి, గంట స్వామి గౌడ్, గంట రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ధర్నాకు తరలిన గండిపేట్ బీఆర్ఎస్ నాయకులు







**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 22/ అక్షరం న్యూస్ :** ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పి కార్తీక్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ తీరును ఎండగాడుతూ చేవెళ్లలో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గండిపేట్ మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని చెబుతుంటే ఇతర మంత్రులు రుణమాఫీ పట్ల స్పష్టత లేని వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని అన్నారు. అధికారం కోసం అమలు కానీ, చేయలేని హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని ఎద్దేవా చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, మణికొండ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ధనరాజ్, కౌన్సిలర్ నవీన్ కుమార్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, బబ్లూ, యాలల కిరణ్, శ్రీధర్ గుప్తా, దిలీప్, శివ ముదిరాజు, , మహిళా నాయకురాల్లు రేఖా, సింధు, మంజు, సుమ, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**- మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 22/ అక్షరం న్యూస్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో బటర్‌ఫ్లై పార్కులో మొక్కలు నాటే కార్యక్రమంలో వైస్ చైర్మన్, కమిషనర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మన భావితరాలకు వృక్ష సంపదను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలంటే తప్పకుండా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు.
మన భావితరాలు మనుగడ సాగించాలంటే మనకు అందుబాటులో ఉన్న వనరులను భావితరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్ కుమార్, కౌన్సిలర్ శ్వేత బాల్‌రెడ్డి, డిఈ దివ్య జ్యోతి, ఏఈఈ సంజయ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి




**- ఏ ఎస్ పి, అంకిత్ కుమార్ సంక్వార్**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 22 /అక్షరం న్యూస్ :** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఏ.ఎస్.పి, అంకిత్ కుమార్ సంక్వార్ అన్నారు.గురువారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సై మధు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ.ఎస్.పి, అంకిత్ కుమార్ సంక్వార్ మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణం పవిత్ర పుణ్యక్షేత్రం రాములవారి దర్శనానికి భక్తులు నిత్యం వస్తుంటారు. భక్తులు పట్ల ఆటో డ్రైవర్లు అంకితభావంతో నడుచుకోవాలి. ఆటో డ్రైవరు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించడంతో పాటు ఆటోలకు టాప్ నెంబర్, ప్లేట్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, పట్టణంలో ఉన్న ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ తమ శేష జీవితాన్ని

# ఆహ్లాదంగా గడపాలి




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 22/ అక్షరం న్యూస్ :** సీనియర్ సిటిజన్స్ డే సందర్బంగా పట్టణం లోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, భద్రాచలం డివిజన్ కార్యాలయంలో వయోవృద్ధులకు వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించుటకు గురించి మండల న్యాయ సేవా సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అధ్యక్షులు శ్రీ బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు భద్రాచలం జ్యూడిసియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గౌరవనీయులు శ్రీ ఎం.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా, టి చైతన్య భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాదులు శ్రీ పేరాల వెంకటేశ్వర్లు, శ్రీ పామరాజు తిరుమలరావు, ఎం. వి. రమ, పట్టణ సి ఐ సంజీవరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా భద్రాచలం జ్యూడిషియల్ ప్రధమ శ్రేణి న్యాయమూర్తి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సీనియర్ సిటిజెన్స్ కోసం అమలులో ఉన్న ది మెయింటనెన్స్ అండ్ వెల్ఫేర్ అఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ గురించి వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ టి. చైతన్య మెయింటనెన్స్ చట్టం, ఉచిత న్యాయ సహాయం కోసం, మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి సేవలు వివరించారు. పట్టణ సీఐ సంజీవరావు మాట్లాడుతూ, ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పోలీస్ స్టేషన్ కి వచ్చి తెలియచేయండి అని తప్పకుండా సీనియర్ సిటిజన్స్ కు పోలీస్ వారి సహాయం ఉంటుందని తెలిపారు. చట్టాల పట్ల అవగాహన కల్పించిన న్యాయమూర్తి కి, ఇతర న్యాయవాదులకు శ్రీ బందు వెంకటేశ్వరరావు, శ్రీ కె యస్. యల్ వి ప్రసాద్, శ్రీ మంగయ్య, శ్రీ కృష్ణ మూర్తి ధన్యవాదములు తెలిపారు ముందుగా మొదటి శ్రేణి న్యాయాధికారి ఎం వెంకటేశ్వర్లు కి బందు వెంకటేశ్వరరావు, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, డి కృష్ణమూర్తి, మాదిరెడ్డి రామ్మోహనరావు, వై మంగమ్మ, రాజబాబు, సుబ్బయ్య చౌదరి, తదితరులు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం వెంకటేశ్వర్లు నిశాలువాలతో సన్మానించారు. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గౌరవ ఎం వెంకటేశ్వర్లు కి భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు టీ చైతన్య కు బొకే లు ఇచ్చి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నాలం సత్యనారాయణ, ఐ వి సత్యనారాయణ, అక్కయ్య, వి రాంబాబు, జగన్మోహనరావు, బి రాజు, కె ఎస్ ఏ ఎల్ ఎస్ ప్రభావతి. వీ రంగయ్య తదితరులు పాల్గొన్నారు. అత్యధిక సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి జయంతి వేడుకలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 22/ అక్షరం న్యూస్** : రాజా బహదూర్ వెంకట్‌రామిరెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ జాయింట్ డైరెక్టర్ డి మురళీధర్ తెలిపారు. గురువారం రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి 155 జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వెంకట్‌రామిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ.. ఏడవ నిజాం కాలంలో హైదరాబాద్ కొత్వాల్ గా దాదాపు 14 సంవత్సరాలు పని చేసినట్లు గుర్తు చేశారు. బల్దియాలో సభ్యుడిగా ఉండి ఆనాడే ఫ్రీ లైట్స్ వేయించడం, వీధులు శుభ్రం చేయించడం, పీస్ కమిటీలు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని కోరుకున్నట్లు గుర్తు చేశారు. బహదూర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాజా బహదూర్ కుటుంబ సభ్యులు రుక్మిణి రెడ్డి, అనురాధ రెడ్డి, వెంకట్ రమణ రెడ్డి, ట్రస్ట్ సభ్యుడు లక్ష్మీకాంత రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సి.నర్మద, సునీత మోహన్, అకాడమీలోని అసిస్టెంట్ డైరెక్టర్లు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

# జిమెయిల్ ఫిట్నెస్ సెంటర్ నూతన కార్యవర్గం ఎన్నిక..

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 22 (అక్షరంన్యూస్):**
ఖమ్మంలో జిమెయిల్ ఫిట్నెస్ సెంటర్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎం శివ గణేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి డి వినోద్ కుమార్, కోశాధికారి సిహెచ్ నాగరాజ్, ఉపాధ్యక్షులుగా సుమతి, ప్రాపుల్ కుమార్, సహాయ కార్యదర్శులు శ్రావణ, సిద్ధార్థ, చైతన్యలను ఎన్నుకొన్నారు. వీరితోపాటు విప్లవ కుమార్ కమిటీ మెంబర్లుగా రంగారావు, నాగిరెడ్డి సునీల్ లను నియమించారు. ఎలక్షన్స్ కు తెలంగాణ రాష్ట్రం వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ నుంచి అబ్జర్వర్ గా ఎం హనుమంతు రాజ్, ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నుంచి ఆర్ ఉదయ్ కుమార్, ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ నుండి కె క్రిస్టఫర్ బాబు వ్యవహరించారు. ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్గా రిటర్నింగ్ ఆర్ మహేష్, అడ్వకేట్ ఎలక్షన్ కు వ్యవహరించారు. వీరందరి సమక్షంలో ఈ ఎలక్షన్స్ మమతా రోడ్ లోని వీ జిమెయిల్ ఫిట్నెస్ సెంటర్లో సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ నూతన కమిటీ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.




# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలి

**- ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే: జాజాల సురేందర్**






**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఆగస్టు 22/అక్షరం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలమే నిఫెస్టోలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పి అ ధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అ నేక రకాలుగా కొర్రీలు పెడుతూ రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు గురువారం బి ఆర్ ఎస్ పార్టీ ని యోజకవర్గ కార్యకర్తలు, రైతులతో పెద్ద ఎత్తునధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారంలోకి రాక ముందు అమాయక రైతులను మోసం చే సి ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చే స్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు కొర్రీలు విధిస్తూ రైతుల ను మోసం చేస్తుందని దుయ్యబడ్డారు రే వంత్ సర్కార్ పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ చేసేంతవరకు విడిచేదిలేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మాజీ జె డ్పిటిసి మనోహర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ న ర్సింలు, సాయిలు కపిల్ రెడ్డి, బలరాం నా యక్, శ్రీనివాస్ నాయక్, ఆదిమూలం సతీ ష్ గుప్తా, సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, పటేల్ సాయిలు తదితర నాయకులు రై తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఆంక్షలు లేకుండా రైతులందరికీ 100% రుణమాఫీ పూర్తి చేయాలి



**- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి..**
**- ఋణమాఫీ పై ప్రభుత్వం గొప్పలు చెప్పటం తప్ప. ఆచరణ లో సాధ్యం కాలేదు.**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 22/ అక్షరం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ భద్రాచలం మండల పార్టీ ఆధ్వర్యంలో ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ 100% పూర్తి చేయాలని రైతులందరికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసి రైతాంగానికి ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీపై గొప్పలు ప్రగల్భాలు చెబుతూ కాలం వెలదీస్తుందని ఆచరణలో పూర్తిగా సాధ్యం కాలేదని ఈ సందర్భంగా అన్నారు.. డిసెంబర్ 9 లోగా రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు విడతలుగా రుణమాఫీ చేస్తూ అది కూడా పూర్తిస్థాయిలో చేయకుండా రైతులను మభ్యపెడుతున్న కాంగ్రెస్ పార్టీపై రైతు పక్షాన బిఆర్ఎస్ పోరాటం ప్రారంభమైందని అన్నారు. కేవలం 17500 కోట్లు రుణమాఫీ కేటాయించి మిగతా వారికి మొండి చేయి చూపెట్టారని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అయితే పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు..
రైతు రుణమాఫీ పూర్తిగా ఆగితే తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రేపాక పూర్ణచంద్రరావు. కాపుల సూరిబాబు. బత్తుల నరసింహులు .అంబటి కర్ర కృష్ణ. అయినాల రామకృష్ణ.ప్రదీప్. అనిల్. రమేష్. లక్ష్మణ్. నానిపల్లి శ్రీను. రాఘవులు.ప్రియాంక. తదితరులు ఉన్నారు.

# రెవిన్యూ ఉద్యోగి కబ్జా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు 22/ అక్షరం న్యూస్:** వీరభద్రవరం గ్రామానికి చెందిన రెవిన్యూ ఉద్యోగి తన అనుచరులను,బంధువులను బినామీలుగా చేసుకొని కబ్జా చేసిన ప్రభుత్వ భూములపై విచారణ జరిపి అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ డిమాండ్ చేశారు.గురువారం వీరభద్ర వరం గ్రామంలో జరిగిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఏజెన్సీ చట్టాలను పటి ష్టంగా అమలు చేయాల్సిన రెవెన్యూ అధికా రులు ఆ శాఖలోని ఉద్యోగి కంచె చేను మేసిన ట్లుగా చట్ట ఉల్లంఘనకు పాల్పడి ప్రభుత్వ భూములను కబ్జా చేసి తన బంధువుల పేరుపై పట్టాలు చేస్తుంటే ఏమి చేశారని ప్రశ్నించారు. తన స్వగ్రామం చుట్టుపక్కల గల వీరభద్ర వరం(జడ్)అంకన్నగూడెం(జడ్) గ్రామాలలో బహిరంగ విచారణ జరిపి ఉద్యోగి బంధువుల పేరున గల అక్రమ పట్టాలను రద్దు పరిచి అట్టి భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవా లన్నారు.ఉద్యోగి భూఅక్రమాలపై కొందరు ఆదివాసి నాయకులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.కొందరు ఆదివాసి సంఘ నాయకులు,రాజకీయ నాయకుల అండదండలతో ఉద్యోగి అక్రమాలకు పాల్ప డ్డారని అన్నారు.ఉన్నతాధికారులు తక్షణమే అతని అవినీతి,అక్రమాలపై దర్యాప్తు జరిపించి అందుకు సహకరించిన నాయకులపై కేసు నమోదు చేయాలని కోరారు.లేనిపక్షంలో దశలవారీగా ఆందోళనలను చేపట్టి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు,శంకర్,రాజు, శ్రీను,నరసింహా రావు,రవి,ఆదివాసి యువకులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609